రాచకొండలో చుక్క నీరు లేదు బోర్ వేస్తే అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులు 2

# నిజం చెపుతాం

Nijam Cheputham   తెలుగు దినపత్రిక

ఇళ్ల స్థలాల కేటాయింపులో దగా పడ్డ జర్నలిస్ట్‌లు 3

సూర్యాపేట | బుధవారం | 14-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 171 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అదానీ-సెబీ బంధం దేశంలోనే


# అతిపెద్ద కుంభకోణం



- హిండెన్‌బర్గ్ ఆరోపణలతో బట్టబయలు
- సెబీ చీఫ్ తొలగింపు డిమాండ్‌తో 22న దేశవ్యాప్త ఆందోళన
- కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్ట్13(( నిజం చెపుతాం న్యూస్ )

అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ అండియా సెబి చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో మంగళవారం సమావేశం జరిగింది. అదానీ-సెబీకి సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్ వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవడంపై ప్రధానంగా చర్చించాం' ఆరోపణలు గుప్పి?స్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయించామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. సెబీ బాస్ రాజీనామా చేయాలనేది కూడా తమ మరో డిమాండ్ అని చెప్పారు. దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై ఆగస్టు 10న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలున్నాయని ఆరోపించింది. దీనిపై బచ్ ఘాటుగా స్పందించారు. ఇది వ్యక్తిత్వ హననమేనని అన్నారు. అదానీ గ్రూప్ సైతం హిండెన్‌బర్గ్ ఆరోపణలు కొట్టివేసింది. సెబీ చైర్‌పర్సన్‌తో కానీ, ఆమె భర్తతో కానీ తమకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తెలిపింది.



## విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలి

- పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32వేల కోట్లు ఖర్చు
- క్షేత్ర స్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలి
- విద్యాశాఖ, నైపుణ్య గణన అంశాలపై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,ఆగస్ట్13(( నిజం చెపుతాం న్యూస్ )

విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలని, ఉత్తమ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించటమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ. 32వేల కోట్లు ఖర్చు చేస్తోందని క్షేత్ర స్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యాశాఖ, నైపుణ్య గణన అంశాలపై ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సిలబస్‌లో మార్పులు చేయాలని సూచించారు. ఇందుకోసం విద్యా రంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. వచ్చే 10-20 ఏళ్లకు ఎలాంటి పాఠ్యాంశాలు అవసరమన్న అంశాన్ని గుర్తించి బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయని సీఎం అన్నారు.ప్రచార ఆర్భాటం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదని, ఈ విషయంలో కఠినంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మరో వైపు విద్యాశాఖలో తీసుకువచ్చిన నూతన విధానాలు, సంస్కరణలపై ఆశాఖ మంత్రి నారా లోకేశ్ సీఎంకు వివరించారు. ఒక తరగతికి ఒక టీచర్ అనే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులపై అనవసరపు ఒత్తిడి లేకుండా యాప్‌ల భారాన్ని కూడా తగ్గించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన కార్యక్రమంపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజంటేషన్ ఇచ్చారు. నైపుణ్య గణన కోసం రూపోందించిన విధివిధానాల్ని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3.54 కోట్ల మంది పనిచేసే వయసు ఉన్న ప్రజలు ఉన్నారని.. వారి నైపుణ్యాలను గణన చేయాల్సి ఉందని తెలిపారు. దీని కోసం 48 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరమని స్కిల్ సెన్సెస్ కోసం 8 నెలల సమయం పడుతుందని తెలిపారు. కేవలం సర్వే చేసేందుకే 55-70 రోజుల సమయం పట్టే అవకాశముందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రాథమిక నైపుణ్యం, వ్యక్తిగతంగా సాధించిన నైపుణ్యాలతో పాటు ఏఏ అంశాల్లో నిపుణత ఉందన్న అంశాలను కూడా గుర్తించాలని సీఎం సూచించారు. ఇంటింటి సర్వే, మీ సేవా కేంద్రాలు, విద్యా సంస్థలు, మొబైల్ యాప్‌ల ద్వారా స్కిల్ సెన్సెస్ నిర్వహించే అవకాశముందని అధికారులు ప్రతిపాదించారు. ఇప్పటికే ఉన్న నిపుణ అనే పోర్టల్ ద్వారా కూడా నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టవచ్చని అధికారులు వివరించారు.

## తెలంగాణ మెడికల్ సీట్ల వ్యవహారం




- గడవువును 15 వరకు పొడిగించిన కాళోజీ వర్సిటీ
- హైకోర్టులో పిటిషన్ దాఖలు..విచారణ నేటికి వాయిదా

వరంగల్‌ఆగస్ట్13(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ (కాంపీటెంట్) కోటా కింద 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఆగస్టు 3న విడుదల చేసింది. ఆగస్టు 4న రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభంకాగా.. 4 నుంచి ఆగస్టు 13తో గడువు ముగియాల్సి ఉంది. అయితే ఈ గడువును మరో రెండు రోజులు పెంచుతున్నట్లు కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ యూజీ రాష్ట్రస్థాయి ర్యాంకులకు ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసుకోవచ్చు. ÷ూష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. నిబంధనలను సవరిస్తూ రూల్-3ఎను చేర్చిన ప్రభుత్వం.. జులై 19న జీవో నెంబరు 33ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరికొందరు అత్యవసరంగా లంచ్ మోషన్‌లో విచారణ చేపట్టాలని కోరారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుత నిబంధన ప్రకారం మెడికల్ సీట్ల ప్రవేశాలకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాదించారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14కు వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ గడువును కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆగస్టు 15 వరకు పొడిగించింది. ఎంబీబీఎస్ వెబ్‌కౌన్సెలింగ్‌లకు సంబంధించి కాళోజీ వర్సిటీ విడుదల చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాలో ఎంపికైనవారు మాత్రమే వెబ్‌కౌన్సెలింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. మెరిట్ జాబితాకు ఎంపికైన అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలంగాణలోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 49,143 మంది ర్యాంకులను ప్రకటించింది.

## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్13 ( నిజం చెపుతాం న్యూస్ )

:తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.

# శోభిత,నాగచైతన్యలపై విడాకుల కామెంట్స్

- జ్యోతిష్యుడు వేణుస్వామికి షాక్
- 22న హాజరు కావాలంటూ నోటీసులు



హైదరాబాద్,ఆగస్ట్13( నిజం చెపుతాం న్యూస్ )

ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామికి తెలంగాణ మహిళా కమిషన్ మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న మహిళా కమిషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. నాగచైతన్య, శోభిత ధూళిపాళ విడిపోతారంటూ చేసిన వ్యాఖ్యలపై నోటీసులు ఇచ్చింది. మరోవైపు వేణుస్వామికి మద్దతుగా ఆయన భార్య వీణా వాణి వీడియో విడుదల చేసింది. మీడియాపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల నాగచైతన్య, శోభిత ధూళిపాళ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత వేణుస్వామి జాతకాలను విశ్లేషణ చేస్తూ చేసిన వీడియోసోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. 2027లో ఇద్దరు విడిపోతారంటూ వ్యాఖ్యానించారు. గతంలో సమంత, నాగ చైతన్య జంట సైతం విడిపోతారంటూ బయటపెట్టారు. ఆ తర్వాత పలు విషయాలపై జాతకాలు చెప్పినా ఏ ఒక్కటి జరుగలేదు. ఇదిలా ఉండగా.. వేణుస్వామిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి.

## బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

- పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం
- నియోజకవర్గ నేతలతో కెటిఆర్ చిట్‌చాట్



హైదరాబాద్,ఆగస్ట్13( నిజం చెపుతాం న్యూస్ )

బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వా÷-లకైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు.

## అవంతిపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మిర్యాలగూడ కు తరలించవద్దని రైతుల ఆందోళన




మిర్యాలగూడ టౌన్ ఆగస్టు 13 నిజం చెపుతాం:

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్లో 12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఎస్బిఐ శాఖను మిర్యాలగూడ కు తరలిస్తున్నారు. మార్కెట్ యార్డులో ఆ శాఖ నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నందున మిర్యాలగూడకు తరలిస్తున్నారు.కానీ సమీప గ్రామాల రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. మార్కెట్ యార్డులో కాకుండా అలగడప లో గాని అవంతిపురంలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ అవంతిపురంతరలించాక రైతుల వ్యాపారస్తుల ప్రయోజనం కోసం ఎస్ బి ఐ వాళ్ళు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 12 ఏండ్ల క్రితం శాఖను ఏర్పాటు చేసింది.చుట్టుపక్కల వున్న బాధలాపురం, అవంతిపురం యాదగిరిపల్లె, ఉట్లపల్లి, కాల్వ పల్లి యర్రావులపాడు, తండా, సుబ్బారెడ్డిగూడెం, ఆలగడప ముకుందపుర%శీ%, కల్లూరు, పెంచికాలదిన్నే, సోమారం, బూరుగుపూడి తండా, చింత కుంట, బోదేలదిన్నె, చిల్లేపల్లి, ములకలకాలువ, రాయినిపాలెం, జాలుబావి తండా గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుంది.రైతులకు రుణాలు ఇవ్వడం, బంగారం కుదువ బెట్టుకుని ఋణం ఇవ్వడం లాంటిది, బాగా పనిచేస్తుంది. అయితే గత సంవత్సరం నుంచి బ్యాంక్ సక్రమంగా పనిచేయడం లేదు. రైతులు వినియోగదారులు చాలా అవస్థలు పడుతున్నారు.ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఎలుకలు వైర్లు కొరకడం వలన సిస్టమ్ దెబ్బతిన్నదని సంవత్సరం నుంచి బ్యాక్ సిబ్బంది కూడా నానా అవస్థలు పడుతున్నారు.మార్కెట్ శాఖ, ఎస్బిఐ రిజనల్ శాఖ వెంటనే పూనుకుని మరమ్మతులు చేయించి వినియోగదారుల కష్టాలు తీర్చి యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నారు.మార్కెట్ నుంచి ఎస్బిఐ శాఖను మిర్యాలగూడ తరలించడం తగదు. ఆలగడప లో గాని అవంతిపురంలో గాని ఏర్పాటు చేయాలని అధికారులు స్పందల సిందిగా రైతులు వేనేపల్లి పాండురంగారావు, తుమ్మల సత్యనారాయణ చౌదరి, ఇంద్ర పల్లి బుచ్చిబాబు, గోవిందరెడ్డి, రంజాన్, సైదులు నర్సయ్య, సునిల్ కోరుతున్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు బస్సు పాసులు మరియు పెన్నులు పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

మిర్యాలగూడలోని లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ భాస్కర ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల బాబు సాయి పేట విద్యార్థులకు 63 మందికి బస్సు పాసులు మరియు అందరూ విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లైన్స్ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ యనగండ్ల లింగయ్య గారు మరియు కోశాధికారి బి యం నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్ లీడర్స్ అయిన ఏచూరు మురారి భాగ్యలక్ష్మి గారు, కర్ర రామిరెడ్డి, సామ శ్రీనివాస్, సింగు రాంబాబు, కండక్టర్ సోమయ్య గారు, మరియు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన 41 మందికి సి.ఏం సహాయనిధి చెక్కులు - ఎమ్మెల్సీ ఎం.సీ కోటి రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన 41 మంది అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది సి.ఏం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి 14 లక్షల 40 వేల 500 రూపాయలు మంజూరయ్యాయి. ఇట్టి చెక్కులను ఈ రోజు మిర్యాలగూడ పట్టణము హౌసింగ్ బోర్డు ఎం ఎల్ సి గారి కార్యాలయం నందు ఎమ్మెల్సీ ఎం.సీ కోటి రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు ఉన్నారు..

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ రజకసంఘం పెద్దలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

ఈ సందర్భంగా ఆగస్టు15 న ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ లో దేశ ఐక్యతను చాటిచెప్పే, జాతీయభావాన్ని పెంపొందించే అద్భుతమైన కార్యక్రమం 100 అడుగులు జాతీయ పతాకావిష్కరణలి కార్యక్రమంలో రజకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే గారు కోరటం జరిగింది..

## మృతురాలి కుటుంబానికి పుల్లూరి ఫౌండేషన్ భోజన వసతి ఏర్పాటు

రాజాపేట,ఆగస్టు13(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలోని బీజేవైఎం మండల పార్టీ మాజీ అధ్యక్షులు చింతం వెంకన్న తల్లి యాదమ్మ మృతిచెందగా మంగళవారం అంత్యక్రియల అనంతరం కుటుంబ సభ్యులకు బంధువులకు పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ భోజన వసతి కల్పించారు.ఈ సందర్భంగా బీజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అండ

**-సంగిశెట్టి క్రిస్టఫర్**



వలిగొండ ఆగస్టు 13 (నిజం చెపుతాం)

రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అండగా ఉంటుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉన్నందున ఏ రాష్ట్ర సాధన కోసం కొట్లాడినమో ఆ తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలను, ఆశలను గుర్తిస్తామని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అభినందనలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృషి ఉన్నదని ఆయన అన్నారు. ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు అపారమైన నమ్మకం ఉన్నదని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసినట్లయితే ప్రభుత్వం మరో 20 సంవత్సరాల పాటు తిరుగులేకుండా అధికారం చలాయిస్తుందన్నారు. ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పూర్తిగా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు శీలం స్వామి బత్తిని రవి మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ గంధమల్ల బాలయ్య నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మంటి రమేష్ గంధమల్ల మల్లమ్మ ఐటిపాముల పుష్ప కదిరేని స్వామి మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిపిఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలి



-వ్యవసాయ కార్మిక సంఘం

వలిగొండ ఆగస్టు 13 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న బీపీఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వర్కట్ పల్లి గ్రామంలో బిపిఎం పోస్టు ఖాళీగా ఉండడం వల్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు గత ఆరు నెలలుగా పని చేసిన వారి కూలీ డబ్బులు వారి చేతికి అందలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అదేవిధంగా అనేకమంది పెన్షనర్లకు సకాలంలో పెన్షన్లు అందకపోవడం జరుగుతుందని వెంటనే ప్రభుత్వ అధికారులు బిపిఎం కాళీ పోస్టును భర్తీ చేసి ఉపాధి హామీ కూలీల పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చేగూరి నరసింహ, ఉపాధి హామీ కూలీలు గుర్రం అంజయ్య, మీసాల ఇస్తారి, ఐతరాజు బుచ్చయ్య, బంగారు బొందయ్య, మీసాల పోశయ్య, కందుకూరి బుచ్చయ్య, ఐతరాజు నరసింహ, షేక్ కరీం, మీసాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలి

**మునుగోడు ప్రభుత్వ కార్యాలయాలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



మునుగోడు ఆగస్టు 13 (నిజం చెపుతాం):

మునుగోడు మండల ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు సీటుగా విద్యను అందించి 100% ఉత్తీర్ణత సాధించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఎస్సి బాలర గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులు బాలింతల రికార్డులను పరిశీలించారు. శిధిల వ్యవస్థలో ఉన్న వసతి గృహాన్ని మరమంతులు చేయించడానికి ప్రణాళిక తయారు చేయాలని మండల పంచాయతీరాజ్ ఏఈ సత్తిరెడ్డి ని ఆదేశించారు, గ్రామాలలో 13 ,14 సంవత్సరాల వయసు గల విద్యార్థులే ఎక్కువ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని వారిపై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి కదలికలను పరిశీలించి వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. గ్రామాలలో 100లో 65 మంది గర్భిణీలు ఆపరేషన్లకు గురవుతున్నారని అవసరమైతే తప్ప ఎవరు ఆపరేషన్ చేయించుకోకుండా ఏఎన్ఎంలు, ఆశలు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఇచ్చే కమిషన్కు కక్కుర్తి పడి ఆరోగ్య సిబ్బంది గర్భినీలను ప్రవేట్ ఆసుపత్రి కి పంపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయని అలా జరిగితే వారిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటున్నందుకు ప్రజలకు మేలైన సేవలు అందించాలి అని అన్నారు. కరోనా సమయంలో విద్యార్థుల కంటే ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఎక్కువ పాత్ర పోషించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిఎంహెచ్ ఓ శ్రీనివాస్, ఎంపీడీఓ పూజ, తహసిల్దార్ నరేందర్, వైద్యాధికారులు నర్మదా, మాధురి, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, ఎంపీఓ, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు...

## రాచకొండలో చుక్క నీరు లేదు బోర్ వేస్తే అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 13 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ స్వయంభుశంబులింగేశ్వర ఆలయం, లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చుక్కనీరు లేక దర్శనానికి వచ్చిన భక్తులు అభిషేకం చేయడానికి చుక్క నీరు లేదని వాపోతున్నారని, రాచప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు.రాచకొండలో త్రాగడానికి నీరు లేక భక్తులకు పర్యాటకులకే కాకుండా అక్కడ జీవరాసులు కూడా ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. ప్రతి సోమవారము అన్నదానానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నరని రాసమితచప్ప సమితి సభ్యులు ఆవేదన వ్యక్తే పరుస్తున్నారు.నీళ్లు లేకపోవడం కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ బావుల వద్దకు పోయి నీరు తీసుకురావడం కొన్నిసార్లు హైదరాబాదు,నారాయణపురం,ఇబ్రాపట్నం నుండి వచ్చే భక్తులు తమ తమ కార్లలో వాటర్ క్యాన్లు తీసుకువచ్చి నీటితో అభిషేకాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇటీవల అక్కడున్న బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో కొత్త బోర్లు వేసే క్రమంలో ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడంతో దాతలు వెనక్కి వెళ్ళిపోతున్నారని రాచకొండను ప్రభుత్వం అటవీశాఖ ఆధ్వర్యంలో రాచకొండను రూరల్ పర్యాటక కేంద్రంగా గుర్తించి,నిధులు కేటాయించి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారని అటవి శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే క్రమంలో రాచకొండలో సందర్శిస్తున్న భక్తులకు కనీసం మంచినీరు సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. ఆలయం వద్ద బోర్లు వేస్తే డబ్బులు లేక మోటర్లు ఇస్తామన్న దాతలు ఫారెస్ట్ అధికారుల తీరుతో వెనుకకు జరుగుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు,అధికారులు స్పందించి బోర్లు వేయించారని కోరారు.

## 'మా వాట మాకే' పుస్తక ఆవిష్కరణ



వలిగొండ ఆగస్టు 13 (నిజం చెపుతాం)

ప్రముఖ రచయిత, కవి, మాజీ బీసీ కమిషన్ సభ్యులు జూలూరి గౌరీ శంకర్ రాసిన 'మా వాటా మాకే' పుస్తకం మంగళవారం రెడ్లరేపాక గ్రామ గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాటి వనంలో ఆవిష్కరించారు. చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ పోరు కొరకై మా వాట మాకే అనే పుస్తకాన్ని జూలూరి గౌరీ శంకర్ రాశారని గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక గీత కార్మిక సంఘం అధ్యక్షులు మార్క సత్యనారాయణ గౌడ్, దంతూరి రఘునాథన్ గౌడ్, జువ్వగాని బిక్షపతి గౌడ్, జువ్వగాని సుమన్ గౌడ్, జువ్వగాని శ్రీనివాస్ గౌడ్, బంధారపు సత్యనారాయణ గౌడ్, దంతూరి శంకర్ గౌడ్, బందారపు కుమార్ గౌడ్, బద్దం రవిశంకర్ గౌడ్, కొండంఅశ్విన్ గౌడ్ బంధారపు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరలపై అప్రమత్తంగా ఉండాలి యాదాద్రి ఏసిపి రమేష్

**విద్యార్థులు మంచి వాతావరణంలో విద్యను అభ్యసించాలి బీర్ల శంకర్**




రాజపేట,ఆగస్టు13(నిజం చెపుతాం) రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీర్ల ఫౌండేషన్, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాజపేట పోలీసులు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి ఏసిపి రమేష్ కుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. సైబర్ నేరాల పట్ల అవగాహన వాటి నుండి ఎలా తప్పించుకోవాలి బాల్యవివాహాలు గంజాయి మత్తు పదార్థాలు దూరంగా వుంటు చదువు పై దుష్టిసరించి ఒక మంచి పొదిషన్ లో వుంటే సమాజంలో మీకు మంచి గుర్తిపుకాలుగుతుంది మరియు సైబర్ క్రైమ్ పై ఫోన్ ఓ.టి.పి.కానీ ఆఫర్స్ వచ్చాయని మీ ఫోన్ కి లింక్ వచ్చింది ఓపెన్ చేయని అడుగుతే చాలా అప్రమత్తంగా ఉండాలని తెల్పారు ఎవరన్నా డబ్బులు కాజేస్తే వెంటనే 1930 కి కాల్ చేయాలని తెలిపారు.బీర్ల ఫౌండేషన్ కోఫౌండర్ బీర్ల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి వాతావరణంలో విద్యను అభ్యసించాలని ఉన్నత స్థాయి చేరుకోవాలని అదేవిధంగా క్రీడల పట్ల ఎంతో శ్రద్ధగా ఉండాలని యాంటీ సైబర్ క్రైమ్ విషయంలో జాగ్రత్త వహించాలని పిల్లలకు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది.రఘునాథపురం గ్రామంనికి అన్ని విధాలుగా సహాయసహకారాలు వుంటాయని తెలిపారు. గ్రామాల్లోని సి.సి.కెమెరాలు పనిచేయకుండా నిరుపయోగంగా ఉన్నవాటిని వైర్ లెస్సు విధానం తో పునప్రారంభం చేయుటకు తను సహకారం అందిస్తానని, పాఠశాలలో విద్యార్థులకు 15 ఆగస్టు సందర్బంగా క్రీడల బహుమతులు తనవంతుగా ఇవ్వనున్నట్టుతెలిపారు.ఈ కార్యక్రమంలో రురల్ సి.ఐ. కొండల రావు, యాదగిరిగుట్ట టౌన్ సి.ఐ. రమేష్ రాజపేట యస్.ఐ. ఉపేందర్ యాదవ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, వివేకనంద యువజన సంఘం అధ్యక్షులు బల్ల యాదేశ్, చింతపండు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపకులు, పోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ గ్రామంలో గుడుంబా పట్టివేత



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు13 (నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు నారాయణపురం పోలీసు ఎస్సై జగన్ ఆధ్వర్యంలో కరంటోత్ అనిత,భర్త శ్రీను,ఇంట్లో సోదాలు చేయగా 6 ఆరు లీటర్ల గుడుంబా దొరికిందని ఎస్ఐ జగన్, తెలిపారు.ఈ గుడుంబా సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై జగన్,మాట్లాడుతూ తండాల్లో గ్రామాల్లో గుడుంబా,బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన డొంకెన భాస్కర్ గౌడ్



రాజాపేట్,ఆగష్టు13 (నిజంచెపుతాం)

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామనికి చెందిన గొలుసుల శ్రీనివాస్ ఇటీవల మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి డొంకెన భాస్కర్ గౌడ్ పరామర్శించి 50కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మార్క నరేందర్,కలకుంట్ల సంపత్, బొంత కనకరాజు, బత్తెం అశోక్, సాయి,తమ్మలి అశోక్,బత్తెం నరసింహులు,విజయ్, బొంత కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణను విజయవంతం చేయాలి - బీసీ జేఏసీ సేవకుడు మారం శ్రీనివాస్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13(నిజం చెపుతాం). స్వతంత్ర దినోత్సవం రోజున మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో ఆవిష్కరించనున్న 100 అడగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంను విజయవంతం చేయాలని బీసీ జెఏసి సేవకుడు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్, తెలంగాణ గాయని ధనావత్ అరుణ, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్ లు కోరారు. మంగళవారం జెండా ఆవిష్కరణ ప్రదేశంలో వారు మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విద్యావేత్తలు, సామాజికవేత్తలు, మేధావులు, విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు, నాయకులు శాంతికి చిహ్నమైన తెల్ల చొక్కాలు ధరించి హాజరు కావాలని కోరారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల విద్యార్థులు, వివిధ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ నాయకులు సిరసనగండ్ల ఈశ్వరచారి, గుండా వెంకటేశ్వర్లు, బచ్చలకూరి కిరణ్, కల్లూరి వసంతాచారి, భీమ్లా నాయక్, గడ్డం ఉపేందర్, షేక్ జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపురం మేజర్ కాలువలో కంపచేట్లు, పిచ్చిమొక్కలు: పంటలకు అందని సాగునీరు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

లిస్థానిక రైతులతో కలిసి కాలువలు పరిశీలించిన సిపిఎం బృందంలి

సిపిఎం బృందం కిష్టాపురం మేజర్ %చీప్రా% కాలువలో కంపచేట్లు, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో అక్కడి రైతులకు సాగునీరు అందని పరిస్థితిని పరిశీలించింది. పూడికతీత పనులు యుద్ధ ప్రాతిపాదికన వెంటనే ప్రారంభించాలనే సూచనలి సిపిఎం రాష్ట్ర నేత, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అధికారులతో మాట్లాడారు. ఆయన పూడికతీత పనులు యుద్ధ ప్రాతిపాదికన వెంటనే చేపట్టాలని సూచించారు.

పనులు ప్రారంభిస్తామని అధికారుల హామీ

పరిశీలన తర్వాత, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సిపిఎం కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రామవత్ మంగ్త నాయక్ తండ్రి పాండ్య నాయక్ గారి కుటుంబ సభ్యుల పరామర్శ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ మండలంలోని భాగ్య గోపసముద్రం తండా గ్రామంలో నిన్న మధ్యాహ్నం గొర్లను మేపడానికి వెళ్లిన పాండ్య నాయక్ గారు దురదృష్టవశాత్తు ప్రమాదవశత్తు ట్రైన్ కింద పడి చనిపోయారు. ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామవత్ మంగ్త నాయక్ తండ్రి. ఈ విషాద సంఘటన గురించి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, దామరచర్ల సీనియర్ నాయకులు నాగు నాయక్, 14వార్డు కౌన్సిలర్ గంధం రామకృష్ణ, శరత్, స్థానిక కాంగ్రెస్ నాయకులు హర్య నాయక్, నాగు నాయక్, చిన్న నాయక్, నరేష్ నాయకులు తదితరులు మిర్యాలగూడ ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లి పాండ్య నాయక్ గారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా, పాండ్య నాయక్ గారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ఆర్థిక పరామర్శ మరియు న్యాయ సాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండ్య నాయక్ గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## ఇళ్ల స్థలాల కేటాయింపులో దగా పడ్డ జర్నలిస్ట్ లు

- న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే, ఆర్డీఓ కు వినతి
- పనిచేసే జర్నలిస్ట్ లకు మొండిచేయి, అనర్హులకు లబ్ధి చేకూరేలా కొందరి పన్నాగం





మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

ఎండకు ఎండి... వానకు తడిచి.. వేళకు తిండితినక... వార్తల సేకరణ కోసం పనిచేసే నిజమైన విలేఖరులు దగాపడుతున్నారు. ఏ ప్రెస్ మీట్ లో, కార్యక్రమం లో కనిపించని, ఎవరో రాసిచ్చిన వార్తలు కాఫీ పేస్ట్ చేస్తూ.... స్వంత పనులు చూసుకునే వారు విలేఖరులుగా చాలామణి అవుతూ... ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాలను పొందే అర్హులుగా, కొందరి స్వార్థం తో గుర్తించబడుతూ ఉన్న దురదృష్టకర పరిస్థితులు మిర్యాలగూడలో నెలకొన్నాయి. తమకు న్యాయం జరగాలంటూ దగా పడిన విలేఖరులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్),జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,ఆర్డీవో జి. శ్రీనివాసరావు, తహసిల్దార్ హరిబాబులకు వినతి పత్రం ఇచ్చి తమ గోడు వెల్లబోసుకున్నారు. మిర్యాలగూడ లో విలేకరులకు ఇండ్ల స్థలాలుకేటాయించేందుకు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రయత్నాలు మొదలయ్యాయి. అప్పటి ఎమ్మెల్యే,,అధికారుల సూచన మేరకుఇందిరమ్మ కాలనీ సమీపంలో ప్రభుత్వ భూమి లో కేటాయిస్తా మన్నారు. రాళ్లు రప్పలతో వున్న ఆ భూమి ని విలేకరుల వద్ద వసూలు చేసిన సొమ్ములతో దాదాపు 5 లక్షలు వెచ్చించి శుభ్రపరచుకోగా, అప్పుడు సుమారు వందమందికి ఇంటి స్థలాలు కేటాయిస్తామంటూ అభయమిచ్చిన ప్రజా ప్రతినిధి అధికారులు పలు కారణాలతో మొండి చేయి చూపారు. నాటినుండి పోరాటం చేస్తున్న విలేకరులు. తాజాగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యే కు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ వినతి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. అధికారులు సరే అన్నారు. ఇదే అదునుగా సీనియర్ విలేకరుల మంటూ చెప్పుకునే కొందరు వారికి వారే పెద్దరికం ఆపాదించుకొని సొంతంగా కమిటీ ఏర్పాటు చేసుకొని, మిగతా విలేకరులు ఎవరికి సమాచారం ఇవ్వకుండానే తమకు నచ్చిన,వారు మెచ్చిన వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చుతూ కేవలం 40 మందికి లబ్ధి చేకూరేలా, మిగిలిన అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ మొండి చేయి చూపిస్తూ రహస్యంగా అధికారులకు లిస్టు అందజేశారు. పైగా దీనికి అందరి ఆమోదం ఉందంటూ ఇటు ఎమ్మెల్యేని, అటు అధికారులను మభ్యపెడుతూ ప్లాట్లు దక్కించుకునేందుకు సిద్ధమయ్యారు. విలేకరుల అర్హతలు నిర్ణయించేది అధికారుల అయినప్పటికీ ఏనాడు వార్త సేకరణకు రాని వారికి, గతంలో ఇళ్ల స్థలాలు పొందిన వారు సైతం తమ కుటుంబ సభ్యుల పేరు పెట్టుకుంటూ కొందరు,కుటుంబసభ్యులు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థితిలో ఉన్న వారిని కూడా ఇళ్ల స్థలాలకు లబ్ధిదారులుగా పేర్కొంటూ కొందరు ఇష్టరాజ్యంగావ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు :- కొద్దిరోజులుగా జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కేటాయింపులో వర్గాలుగా విడిపోయారని గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్. గత శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కూర్చుని లిస్టు ఇవ్వాలంటూ పేర్కొన్నారు. తమ పంతం నెగ్గించుకోవాలని కొందరు ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమకు నచ్చిన వారు,మెచ్చిన వారి పేర్లను లిస్టుగా సిద్ధం చేశారు. పైగా అందరి ఆమోదం ఉన్నట్లు ఎమ్మెల్యేను అధికారులను మభ్యపెడుతూ అడ్డదారిలో ఇళ్ల స్థలాలు చేజిక్కించుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇదేమి అన్యాయం అని సదరు విలేకరులు పెద్దలుగా చెప్పుకునే సీనియర్ విలేకరులను ప్రశ్నించగా అంతా తమ ఇష్టమంటూ, మీ దిక్కున చోట చెప్పుకోమంటూ పేర్కొనటం గమనార్హం. నల్లగొండ జిల్లా కేంద్రంలో కూడా గతంలో కొందరు విలేకరులు అడ్డదారిలో ప్రభుత్వ భూములు కొట్టేయడంతో మిగిలిన విలేకరులు అంతా ఫిర్యాదులు చేయడంతో వారి నుండి భూములు తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం విధితమే. మిర్యాలగూడ లో కూడా జరుగుతున్న అదే తంతుపై ఉన్నతాధికారులకు, లోకయుక్త కు ఫిర్యాదు చేసేందుకు దగాపడ్డ విలేకరులు అంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు అందరికీ న్యాయం చేయని పక్షంలో ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగా లక్ష్మణ్ యాదవ్, పైలం వెంకన్న, బంటు సైదులు, అలుగుబెల్లి వెంకట్, వరకాల సురేష్, జె రాజశేఖర్, చెరుపల్లి సుధాకర్ , రాయంచు నరసింహ, బంటు శ్రీనివాస్, నల్లగంతుల నాగభూషణం, రాంప్రసాద్, ధీరావత్ శ్రీను నాయక్,దైద రవి, లక్ష్మణ్, రవి, నగేష్, సైదులు, కృష్ణ, హజార్ సింగ్, శ్రీనయ్య, భరత్ కుమార్, సైదులు, కె. నరసింహ, వి. నగేష్, పి. శీను, షేక్ యాసిన్ ఫరీద్, జి. సైదులు, ఎన్. శివ, డి. రవి, ప్రశాంత్ యాదవ్, జానీ బాబా, తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని నిర్ణయించుకున్నాం- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా మహా తేజ రైస్ మిల్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మార్పులకు, కాలుష్య నియంత్రణ కు ముందుగానే అడ్డుకట్ట వేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించుకున్నాం.. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 20 వేల మొక్కలను నారుతామని ముందుకు వచ్చారు .. అందులో భాగంగా ప్రతీ రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటడం జరుగుతుంది .. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కుల, మత , వర్గ, పార్టీ విబేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి మొక్కలు నాటి భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని కాలుష్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## 200 మంది విద్యార్థులతో తిరంగా యాత్ర- బిజెపి మిర్యాలగూడ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో మిరాలగూడి పట్టణంలో తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగ స్వాతంత్ర్య దినోత్సవ సంబ రాలలో బాగంగా 2000 మంది విద్యార్థులతో స్థానికి ఫ్లైఓవర్ నుండి సాగర్ రోడ్ మీదుగా ఎన్ఎస్పి క్యాంపు వరకు ర్యాలి తీయటం జరిగింది. దీనికి ముఖ్య వక్త సామాజిక కార్య కర్తగా కాంస్య సత్య నారయుణ గారు మాట్లాడుతు సాత్రంత్ర్య సమర యోధుల గురించి, వారి త్యాగాలను స్మరించుకుంటు విదార్థులకు హితో పదేశం చేస్తారు. ఇట్టి కార్యక్రమంలో సాదినేని శ్రీనివాస్ రావు గారు మరియు, రేపాల పురుషోత్తమ్ రెడ్డి గారు, హనుమంత్ రెడ్డి, బంటు సైదులు, కొండేటి సరిత, ఎడ్ల రమేష్, పోరెడ్డి శ్రీనివాస్, నక్క రవి, శ్యామ్, వేణు, లక్ష్మా రెడ్డి, అభి గజ్జల వెంకట్, బొడ్డు పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. అగస్టు 15వ తేదీ పురస్కరించుకొని, ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్లో జరుగుతున్న వేడుకల ఏర్పాట్లను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు. అక్కడి అధికారులకు కొన్ని సూచనలు కూడా ఇచ్చారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ ప్రజలు ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి భావంతో జరుపుకోవాలని, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు మూడు రంగుల గాజులు పంపిణీ



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 13 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల, విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 3 మూడు రంగుల గాజులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన సమరయోధులను తలుచుకుంటూ ఆగస్టు 15 రోజున ఈ గాజులను వేసుకొని ర్యాలీలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు, దేశ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ల భాస్కర చారి,యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు శంకర్,బైకని నరేందర్ యాదవ్, ఎస్.కె గౌస్ పాషా, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం



చిమిర్యాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, ఆగస్టు13(నిజం చెవుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన మల్లేపల్లి అరుణ మధుసూదన్ రెడ్డి,కి 49500,రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో ఈ చెక్కులను మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి,చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి ముత్యాలు,కేసని మల్లయ్య,సుర్వి అంజయ్య,ఆరుట్ల శంకరయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ స్వాగత ర్యాలీలో పాల్గొన్న ఎం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్



రాజాపేట,ఆగస్టు13(నిజంచెపు తాం)

ఎస్సీ వర్గీకరణ సాధించుకొని ఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్వాగత ర్యాలీకి ఎం.ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు, పి సమ్మయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంధమల్ల సురేష్ ,కోయ బాలరాజ్,సగ్గ లక్ష్మణ్, కార్తీక్,సిరిపంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**-రిజర్వేషన్లు పెంచకపోతే ప్రత్యేక రాష్ట్ర తరహాలో బీసీల ఉద్యమం - తిరుమలగిరి అశోక్**



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ విషయం మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం. నిర్వహించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపు కుంటే బీసీలు తిరుగుబాటు చేస్తామని ఆయన అన్నారు ఎన్నికల ముందు బీసీల కు రిజర్వేషన్ల ఆశ చూపి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన తర్వాత బీసీలు మీ కండ్లకి కనపడటం లేదు బీసీలను చిన్నచూపు చూస్తున్న కొంతమంది అగ్రకుల దొరల పతనం పడతామని ఆయన హెచ్చరించారు బీసీ రిజర్వేషన్లు పెంచకుండా బీసీలను బిచ్చగాలుగా చూస్తున్నటువంటి కొంతమంది నాయకులు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గాని చూస్తున్నారు తప్ప చిన్న చిన్న పదవులలో బీసీలు కూర్చున్న ఓర్చుకోలేని రాజకీయ ప్రబుద్ధుల కు బీసీలు త్వరలో నే గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు ప్రత్యేక రాష్ట్ర తరహాలో త్వరలోనే తెలంగాణలో బీసీల ఉద్యమం ప్రారంభమవుతుందని ఆయన హెచ్చరించారు ఎన్నికల ముందు ఒకలా ఎన్నికలు ముగిశాక మరోలా ఉండే కొంతమంది నాయకులను ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన అన్నారు స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం బీసీ ల పక్షపాతిగా ఉండకపోతే మాత్రం రాష్ట్రంలో బీసీలు ప్రభుత్వంపై తిరుగుబాటు ఉంటుందని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు.. కార్యక్రమంలో రాయించు నరసింహ, ఎర్రబెల్లి గంగాధర్, మహేశ్వారపు నరేష్ ,గదేనబోయిన హరి, ఎలిజాల నవీన్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక బోనం సమర్పణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 13(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో సరికొండ రాము ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి శివశక్తులతో ప్రత్యేక బోనాన్ని అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నీలిమ గౌతమీ చేతుల మీదుగా బోనాన్ని ఎత్తుకొని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంచార జాతుల రాష్ట్ర మందుల కుల సేవా సంఘం అధికార సేవా ప్రతినిధి మందుల రవి, మందుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న బత్తుల బుడ్డ యాదగిరి, మందుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వివేకానంద రాష్ట్ర కోశాధికారి ఒంటెద్దు కుమార్,వెంకటేష్, సత్యాలు,సింగ తోటి విజయ్ కుమార్,జెల్లీ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల లేత మనస్సుని నిర్బంధించ వద్దు

తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 13(నిజం చెపుతాం)

పిల్లలు చదువులో బాగా రాణించాలంటే వారి ఏకాగ్రత ఇతర వ్యాపకాలపై వెళ్లకుండా దృష్టిని కేంద్రీకరించాలని, చదువుల పేరిట వారిని మానసిక సంఘర్షణలకు గురిచెయొద్దని,పిల్లలకు వయసుకు మించిన నాలెడ్జ్ కోసం నిర్వహించే బలవంతపు చదువులు వారి మానసిక స్థిరత్వాన్ని కోల్పోయేలా చేస్తాయని. ఎట్టి పరిస్థితుల్లోనూ చదువుల కోసం పిల్లల మనసుని నిర్బంధించ వద్దని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో వివిధ పాఠశాల విద్యార్థుల మానసిక స్థిరత్వాన్ని పెంచేందుకు జ్ఞాపక శక్తి,ఏకాగ్రత తోపాటు వారిలో సామాజిక విజ్ఞానం మరియు వినోదం కోసం నిర్వహించిన కార్యక్రమంలో స్టూడెంట్స్ మెమరీ అండ్ కాన్సంట్రేషన్ స్పెషలిస్ట్, ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల జ్ఞాపక శక్తి, ఏకాగ్రతలను పెంచేందుకు పలు అంశాలపై డెమోనిస్ట్రేషన్ ప్రయోగాత్మకంగా బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు అందమైన బాల్యాన్ని ఆనందంగా గడిపేలా చూడాలని,పిల్లల పెంపకంలో కేవలం చదువుకే ప్రాధాన్యత ఇవ్వడం మంచిది కాదని, చదువుతో పాటు పలు సామాజిక బాధ్యతలు, ఆనందకర అంశాలు, క్రమశిక్షణ,సంస్కృతి సంప్రదాయాలు పాటించే విధంగా ఇంట్లో పరిస్థితులు పర్యావరణం శాంతియుత ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని అన్నారు. పిల్లల మైండ్ యాక్టివ్ ఉండేందుకు షార్ప్ మైండ్ గేమ్స్ తో పాటు శారీరక శ్రమను కలిగించే ఆటలు నేర్పించాలని,మొబైల్, ఇంటర్నెట్,ఆన్ లైన్ ఆటలకు దూరంగా ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపక శక్తి ఏకాగ్రతలపై మెమరీ కాంటెస్ట్ మరియు మెమరీ గేమ్ నిర్వహించారు. మెమరీ గేమ్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డు లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా హై స్కూల్ కరస్పాండెంట్ సురేష్, హెడ్ మాస్టర్ సుధీర్, జీనియస్ హై స్కూల్ నుండి శ్రీకాంత్,కృష్ణ, సాధన హై స్కూల్ కరస్పాండెంట్ ధనపరెడ్డి, సెంట్ అగ్నిస్ హై స్కూల్ లస్సీ,మరియు ప్రశాంతి హై స్కూల్,దివ్య భారతి హై స్కూల్,విద్యాజ్యోతి హై స్కూల్,ఇండియా మిషన్ హై స్కూల్,రైన్ బో న్యూ ప్రెసిడెన్సీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల కోసం విజ్ఞానమైన మ్యాజిక్ షోను ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజాలికుడు మెజిషియన్ రామకృష్ణ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ మాస్టర్ వారి సిబ్బంది ప్రైవేట్ పాఠశాల విద్యార్థి విద్యార్థినులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలను తరమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి.




.ఎస్ ఐ శ్రీను నాయక్.

తిరుమలగిరి సాగర్ ఆగస్టు 13( నిజం చెప్తాం న్యూస్)

నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.మత్తు పదార్థాలకు మానసిసంగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, యువత విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగా జిల్లాలో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇట్టి కార్యక్రమం లో తిరుమలగిరి సాగర్ %ూ× దీ%. శ్రీను నాయక్ గారు మరియు వారి సిబ్బంది %ఎష్ట్ర%.శ్రీను, %వీ%.అంజి నాయక్ %ఱ% స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ గా ఫీజులు ప్రభుత్వ కళాశాలలో ఆటలు



సూర్యాపేట ఆగస్టు 13 నిజ%శీ% చెపుతా%శీ% న్యూస్

ప్లే గ్రౌండ్ లేకుండా వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు

స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ఆటలుఇంత జరుగుతున్న నిర్లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు జిల్లా కేంద్రంలో అన్ని వసతులు ఉన్న ఒక్క ప్రైవేట్ పాఠశాల అయినా ఉందా.అధికారులు ఆత్మవిమర్శ చేసుకోండి.. తల్లిదండ్రులను ఫీజుల కోసం జలగళ్ల పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి.

## కొరుకొప్పుల నరేష్ గౌడ్ సహకారంతో షూ,టై ,బెల్ట్ అందజేత



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 13 నిజం చెపుతాం

జడ్పిహెచ్ఎస్ బండ రామారం ప్రధానోపాధ్యాయులు జాటావత్ చంద్రుడు నాయక్ అభ్యర్థన మేరకు గ్రామప్రముఖ పారిశ్రామిక వేత్త రాష్ట్ర కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు జడ్పీహెచ్ఎస్ బండ రామారం పాఠశాల పూర్వ విద్యార్థి అయిన కోరుకొప్పుల నరేష్ గౌడ్ తన సొంత ఖర్చులతో పాఠశాల మొత్తం అందరూ విద్యార్థిని విద్యార్థులకు షూ,టై మరియు బెల్ట్ లను నేడు అందజేశారు ఈ సందర్భంగా వారిని పాఠశాల హెడ్మాస్టర్ మరియు సిబ్బంది గ్రామ ప్రజలు,నాయకులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.... తుంగతుర్తి మండల విద్యాశాఖ అధికారి లింగయ్య కూడాఈ సందర్భంగానే శాలువాతో ఘనంగా సత్కరించారు... మరియు అలాగే పాఠశాలకు నూతనంగా వచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయులు పి వెంకన్న గౌడ్ మరియు సైన్స్ ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ నాయుడు గార్లను కూడా శాలువాతో ఘనంగా సత్కరించారు .....ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చారు.. గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీ.మడ్డి కృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాలలోని వివిధ భవనిర్మానాలు మరియు ప్రహరీ గోడ కూడా తామే నిర్మించామన్నారు...భవిష్యత్తులో కూడా ఈ పాఠశాలకు అండగా ఉండి అన్ని సహాయ సహకారాలు సేవలు అందచేస్తామన్నారు... ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎం జటావత్ చంద్రుడు నాయక్ గారు మాట్లాడుతూ ఈనెల 31 న తాను రిటైర్ కాబోతున్నాననీ..వారు గతంలో వివిధ పాఠశాలలకు చేసిన సేవలు గుర్తుకు చేస్తూ... ఈ పాఠశాలను కూడా అభివృద్ధి చేస్తానని అందులో భాగంగానే దాతలను అనేక అవసరాలని గూర్చి పాఠశాలకు నిధులు, వస్తువులు, సేవలు,సమకూర్చాలని తను విజ్ఞప్తి చేశానని తెలియపరిచారు... ఎంఈ ఓ లింగయ్య గారు మాట్లాడుతూ ఉన్న సిబ్బందితో నే ఈ పాఠశాల నడిపించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు తర్వాత ఒక ఉపాధ్యాయున్ని పంపిస్తానని అన్నారు అలాగే ఈ పాఠశాల హెడ్మాస్టర్ చంద్రుడు నాయక్ గారు సొంతంగా రిస్కు తీసుకొని కేవలం వారి కృషితోనే అనేక దాతలను ఆకర్షించి స్వల్ప కాలంలోనే ఈ పాఠశాలను ఎంతగానో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని అన్నారు... ఈ సందర్భంగా హెడ్మాస్టర్ చంద్రుడు నాయక్ పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు కూడా కొనియాడారు.

## చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

- కుల గణనతోనే ఆర్థిక అంతరాలు తగ్గుతయ్
- ఎనగందుల మల్లేష్ నేతలి

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 13 నిజం చెపుతాం

జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు అటు చట్టసభల్లో.. ఇటు మంత్రి పదవుల్లో ఏమాత్రం ప్రాధాన్యత లేదని, ఐదు నుంచి పది శాతం ఉన్న అగ్రకులాలకు చెందిన వారు 50 శాతం పైబడి పదవులు దక్కించుకుంటున్నారని, రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరగాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనగందుల మల్లేష్ నేత అన్నారు. మంగళవారం ఆయన బీసీ సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ... దేశంలో 52% జనాభా కలిగి ఉన్న బీసీలు నేటికీ విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. న్యాయ సాధనకు కుల గణన చేపడతామని 2018లో అప్పటి హోంశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పార్లమెంటులో ప్రకటించారని, కానీ నేటికీ అది అమలు కాలేదని అన్నారు. ఇప్పటికైనా బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాలలో కుల గణన చేపట్టాలని అన్నారు. అదేవిధంగా చట్టసభలలో బీసీలకు 55% రిజర్వేషన్లు కల్పించి బీసీల రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రాధాన్యతను కల్పించడంతోపాటు, తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానని కోరారు.

## బురదలో ప్రయాణం ఎన్నాళ్లు బాటసారుల రైతుల అవస్థలు



పెన్ పహాడ్ ఆగస్టు 13 నిజం చెప్పుతాం:

పెన్ పహాడ్ మండలంలో శివారు గ్రామము అయినా లింగాల ఎక్స్ రోడ్డు ధూపాడు లింగాల వివిధ గ్రామాల నుండి పత్తేపురం నుండి నేరేడుచర్లకు నిత్యం బాటసారులు ప్రయాణం చేస్తూ ఉంటారు, నిత్యం ఈ రహదారి నుండి నేరేడుచర్లకు తక్కువ దూరం ఉండడం వలన లింగాల దూపాడు గడ్డిపల్లి ఎర్రకుంట మేడారం బక్కయ్య గూడెం వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు. ముఖ్యంగా నిత్యం రైతులు పొలాల వద్దకు వెళుతూ ఉంటారు చిన్నపాటి వర్షం కురిసిన గుంతలు గుంతలుగా ఏర్పడడం వలన బురద మయంగా మారి రాకపోకులకు ఆటంకం కలుగుతుందని స్థానిక రైతులు బాటసారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు జారి కింద పడుతున్నామని ఈ దారుల్లో నిత్యం నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రోడ్డు దుస్థితిని చూసి వివిధ గ్రామాల ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు ఏ ప్రభుత్వంలోనూ వీరి సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కాగా రోడ్డు వేయాలని రైతులు బాటసారులు ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

## స్నేహితుని కుటుంబానికి దొంగరి గోపి చేయూత



పెన్ పహాడ్ ఆగస్టు 13 నిజం చెపుతాం:

స్నేహితుని కుటుంబానికి చేయూత మండలంలోని లింగాల గ్రామానికి చెందిన

కొన్నే రవి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం దొంగరి గోపి కృష్ణ అందజేసిమానవత హృదయం చాటుకున్న దొంగరి గోపి కృష్ణ నిజం న్యూస్ తో మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం నా స్నేహితుడు మంచి మిత్రుడు లింగాల గ్రామానికి చెందిన కొన్నే రవి గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి నా వంతుగా ఆదుకోవడం జరిగిందని మంగళవారం వారి కుటుంబాన్ని కుటుంబ సభ్యులను పరామర్శించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోపి వారి కుటుంబానికి పదివేల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని ఇలా లింగాల గ్రామంలో ఎన్నో సామాజిక సేవలు అందిస్తూ మరి ఏ ఇతర కారణాల వలన మరణించిన ప్రతి కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందజేస్తూ గ్రామ ప్రజలకు తన వంతుగా సేవాభావంతో సహకారం అందిస్తున్నామని అన్నారు.దీనితో వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాయిరాల వంశి, మామిడి రాములమ్మ. సైదులు. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం.




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల 13(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ని రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్స్ మరియు పెన్నుల పంపిణీలైన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి చల్లా ప్రభాకర్ రెడ్డి జోన్ చైర్మన్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేది స్వచ్ఛంద సంస్థ నిరుపేద ప్రజలకు సేవ చేస్తూ సేవే మార్గముగా పేద విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ పంపిణీ చేయనైనది ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను విని నోట్ బుక్స్ లో రాసుకుని దారాళంగా చదవడం రాయడం నేర్చుకోవాలి అదేవిధంగా ఇంగ్లీష్ భాషను కూడా మంచిగా నేర్చుకోవాలి కోరనైనది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి శ్రీను అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## హైదరాబాదుకు ఉప్పెనల తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సంఘం నాయకులు



నేరేడుచర్ల 13(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల పరిధిలో ఉన్న ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ బిడ్డలు, మేధావులు, పెద్ద ఎత్తున వీరుడులా విజయాన్ని మోస వస్తున్న మన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న కు ఘన స్వాగతం మాదిగ, మాదిగ ఉప కులాలు ప్రజల్లా రా ప్రజాస్వామిక వాదుల్లారా ఈరోజు13 వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు పెద్ద ఎత్తున కదలి వెళ్లాలి మన బాధ్యతను నిర్వహిద్దాం. మన ఆకాంక్ష బాలాని చాటుదాం..విజయోత్సవ ధ్వనిని మారుమోగాలి రా..కదలి రా..జాతి నంతా వెంటబెట్టుకొని కదలిరా.

ఈ కార్యక్రమానికి వెళ్ళిన వాళ్ళు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద బిక్షం మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ మండల ఉపాధ్యక్షులు పల్లె సల్మాన్ రాజ్ టౌన్ అధికార ప్రతినిధి ఉబ్బ పెల్లి సైదులు రమేష్ నాగయ్య విజయ్ అబ్రహం వెంకటయ్య రాములు అంజయ్య లక్ష్మయ్య తరలి వెళ్లారు.

## చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి



చెరుకుపల్లి నాగేశ్వరరావు నేత

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 13 నిజం చెపుతాం:

చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు అటు చట్టసభల్లో.. ఇటు మంత్రి పదవుల్లో ఏమాత్రం ప్రాధాన్యత లేదని, ఐదు నుంచి పది శాతం ఉన్న అగ్రకులాలకు చెందిన వారు 50 శాతం పైబడి పదవులు దక్కించుకుంటున్నారని, రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరగాలని బీసీ సంఘం నాయకులు పెన్ పహాడ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు నేత అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలో 52% జనాభా కలిగి ఉన్న బీసీలు నేటికీ విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. న్యాయ సాధనకు కుల గణన చేపడతామని 2018లో అప్పటి హెూంశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పార్లమెంటులో ప్రకటించారని, కానీ నేటికీ అది అమలు కాలేదని అన్నారు. ఇప్పటికైనా బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాలలో కుల గణన చేపట్టాలని అన్నారు. అదేవిధంగా చట్టసభలలో బీసీలకు 55% రిజర్వేషన్లు కల్పించి బీసీల రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రాధాన్యతను కల్పించడంతోపాటు, తెలంగాణ బీసీ కులాలకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన కోరినారు.

## గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే సామేలు కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హైదరాబాద్ ప్రతినిధి ఆగస్టు 13 నిజం చెపుతాం

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హైదరాబాద్ లో వారి నివాసంలో గ్రామ సమస్యల గురించి కలవడం జరిగింది అందులో భాగంగా దుబ్బ తండా బిటి రోడ్డు మరియు నల్లచెరువు తూము దగ్గర నుండి గార్లకుంట కాల్వ వరకు ఎస్టిమేట్ చేయడానికి డి అయినటువంటి లింగా నాయక్ తక్షణమే స్పందించి గ్రామానికి పంపించడం జరిగినది అట్టి విషయాన్ని డీఈ పరిశీలించి ఎస్టిమేట్ వేసి ఎమ్మెల్యే అందించి హామీ ఇవ్వడం జరిగింది మరియు కేతిరెడ్డి కెనాల్ మామిడాల పాత మత్తడి నుండి కేతిరెడ్డి నాలా నల్లచెరువు వరకు సుమారు 6 కిలోమీటర్లు మరియు అక్కడి నుండి రావులపల్లి మానపురం కుక్కడం కుంటపల్లి మద్దిరాల ముకుందాపురం జి కొత్తపల్లి వరకు సుమారు 15 వేల ఎకరాలకు సాగునీరు మరియు గ్రౌండ్ వాటర్ అందించడం కొరకు ఎస్టిమేట్ చేయవలసిందిగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులను పంపించి క్షేత్రం పరిశీలన చేయడం జరిగినది అట్టి ఎస్టిమేషన్ వేసి ఎమ్మెల్యే అందిస్తానని డిఈ గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకల వెంకన్న తుంగతుర్తి మండలం ఉపాధ్యక్షులు లిచింతకుంట్ల వెంకన్న మరియు సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లిచందా వెంకన్న మాజీ వార్డ్ సభ్యులు లికోతి యాకన్న సీనియర్ నాయకులు లిమాలోత్ భీమ్లా నాయక్లిచింతకుంట్ల పరుశురాం చింతకుంట్ల పరమేష్లి ఎన్ ఎస్ యు ఐ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ అందే పరశురాం పాల్గొనడం జరిగింది. గ్రామ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# డాక్టర్ల కొరతతో..... ప్రజల కష్టాలు

- సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన డాక్టర్లు.. డిప్యూటేషన్ పేరుతో వేరొక చోట విధులు.
- వైద్య విధాన పరిషత్ ఆదేశాలను ...తుంగలో తొక్కుతున్న జిల్లా అధికారులు
- తుంగతుర్తి దవాఖానాలో... ఎక్సరే ..సిబ్బంది కొరత.




తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 13 నిజం చెపుతాం

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 30 పడుకల ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రం, జీవో 188 ప్రకారం వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో 100 పడకల ఏరియా దవాఖానగా మారడంతో ఒక ప్రక్క డాక్టర్ల కొరత సిబ్బందికి మరొక ప్రక్క మండల ప్రజలకు మూలిగేనక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా మారింది.

తుంగతుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం 100 పడకల దవాఖానంగా మారడంతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉన్నతాధికారులు రావులపల్లి పరిధిలోని వెంపటి గ్రామంలో ఆయుష్మాన్ భవన్ మందిరంలో ఏర్పాటు చేశారు. దీని కింద ఏడు సబ్ సెంటర్లు మండలంలో పనిచేస్తున్నాయి.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయవలసిన డాక్టర్లు జిల్లా డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటేషన్ మీద సబ్ సెంటర్లో పనిచేస్తున్నారు. తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో 7 డాక్టర్లు ఉండవలసిందిగా కేవలం 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ మాత్రమే పని చేయుచున్నారు నలుగురు 4 డాక్టర్లు డిప్యూటేషన్ పై వెళ్లిపోయారు. దీనితో ప్రస్తుతం ప్రతిరోజు సామాజిక ఆరోగ్య కేంద్రానికి 200 నుండి 300 మంది రోగులు వైద్య పరీక్షలకు రావడంతో ఇబ్బందిగా మారిందని సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం అందరికీ వైద్య పరీక్షలు పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు. 26 మంది సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేస్తున్నట్లు తెలిపారు. వైద్య విధాన పరిషత్ రూల్స్ ప్రకారం డిప్యూటేషన్ రద్దు చేసినట్లయితే, వచ్చిన డాక్టర్లు ఇక్కడనే సంతోషంగా పనిచేస్తూ, రోగులకు కావాల్సిన మెరుగైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. తక్షణమే సామాజిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయిలో డాక్టర్ నియామకం చేపట్టాలని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ల కొరత ....వాస్తవమే



తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయిలో 7 డాక్టర్లు ఉండవలసి ఉండగా, కేవలం 3సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ మాత్రమే పని చేస్తున్నారు. ప్రస్తుతం నలుగురు డాక్టర్ల కొరత ఉన్నది, ఎక్సరే- సిబ్బంది కూడా డిప్రెషన్ పై పని చేస్తున్నారు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలన చేసి, డాక్టర్ను పూర్తి స్థాయిలో నింపుటకు కృషి చేయాలని కోరారు

**సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్**

# నూతనంగానిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభానికి సిద్ధం

**ఆగస్టు నెల 19వ తారీఖున ఆలయ విగ్రహాలు ధ్వజస్తంభ ప్రతిష్ట జరుగును.**

**ముఖ్య అతిథులుగా మంత్రి ఉత్తమ్ పద్మావతిదంపతులు .**

ప్రత్యేక ఆహ్వానితులుగానల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి.



నేరేడుచర్ల 13(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని హుజూర్నగర్ రోడ్ లో నూతనంగా అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు . హుజూర్నగర్ రోడ్ లోని విజయదుర్గ ఆలయం దగ్గరలో ఉన్న స్థలంలోఅయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణాం స్థల దాత కీర్తిశేషులు కొణతం గోపిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు . కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు వారి కుమారుడు శివ చరణ్ రెడ్డి అయ్యప్ప స్వామి దేవాలయానికి నేరేడుచర్ల పట్టణంలో సుమారు కోటి కోటిన్నర విలువగల స్థలమును అయ్యప్ప స్వామిదేవాలయనికి విరాళంగా ఇచ్చారు . అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి కొణతం కృష్ణారెడ్డి నేరేడుచర్ల పట్టణంలోని దాతల సాయంతో సుమారు కోటిన్నర రూపాయలు చందాలు వ్యాపారస్తుల దగ్గర రైతుల దగ్గర ప్రజల దగ్గర సామాన్యుల దగ్గర అయ్యప్ప స్వామి భక్తుల దగ్గర ఉద్యోగస్తుల దగ్గర కూలీల దగ్గర స్వచ్ఛందంగా అయ్యప్ప స్వామి భక్తులు ప్రతి ఒక్కరూ ఈ అయ్యప్ప స్వామి నిర్మాణాలయంలో పేరుపేరునా చందాలు వసూలు చేసి నూతనంగా అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం చేపట్టారు హుజూర్నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్లలో అయ్యప్ప స్వామి దేవాలయం చాలా పెద్దదిగా నిర్మాణం చేపట్టి ప్రారంభోత్సవానికి తయారు చేశారు అయ్యప్ప స్వామి భక్తులు. అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవానికి పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామంఅయ్యగారు ఇరువంటి వెంకటరమణ సత్యనారాయణ శర్మ శాస్త్రి వేద పండితుల ముహూర్తం ఆధ్వర్యంలో ఆగస్టు నెల 17 18 19 తేదీలలో అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట ఆగస్టు 19 సోమవారం ఉదయం 7 :35 నిమిషాల నుంచి గణపతి పూజ పుణ్యవాహచనం గరుణ్యాస దాతనాస్య భజ వాస్య రత్నవాస్య పీట న్యాస్యం.

ఉదయం 8:51 నిమిషములకు యంత్ర స్థాపన ధ్వజస్తంభ స్థాపన కల్యాణ్యాసం మాహగణపతి పూజ ప్రథమ పూజ మహాదా ఆశీర్వచనం. పూజా కార్యక్రమాలు నిర్వహించును. అనంతరం ఆగస్టు 19 సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు మాహ అన్నదాన కార్యక్రమం కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులచే వారి కుమారుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును.

ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పట్టణం నుంచి మండలం గరిడేపల్లి మండలం పాలకవీడు మండలం హుజూర్నగర్ మేళ్లచెరువు చింతలపాలెం మఠంపల్లి మండలాల నుంచి అయ్యప్ప స్వామి భక్తులు నేరేడుచర్ల మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి చందాలు ఇచ్చిన దాతలు అందరూ పేరుపేరునా అయ్యప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ధ్వజ స్తంభ ప్రతిష్టకు పట్టణంలోని పెద్దలు పుర ప్రముఖులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు వ్యాపారస్తులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు రైతులు ప్రజలు భక్తులు మహిళలు కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవానికి పాల్గొని విజయవంతం చేయగలరని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ బృందం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు . ఆలయ శాశ్వతధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి అయ్యప్ప స్వామి దేవాలయ గురు స్వాములు అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప స్వామి నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి శంకుస్థాపన ప్రారంభోత్సవం నుంచి ఇప్పటివరకు ఆలయ నిర్మాణం చేసిన పనుల కార్మిక సోదరులందరూ పేరుపేరునా అయ్యప్ప స్వామి దేవాలయా ప్రారంభోత్సవానికి రావాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## కోదాడ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ర్యాలీ

కోదాడ, ఆగస్టు 13 (నిజం చెపుతాం)

ఈరోజు కోదాడ పట్టణంలో తిరంగాయాత్ర కార్యక్రమమును భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దేశంలో వివిధ రాజకీయ పక్షాలు, ధార్మిక సంస్థలు దేశ ప్రజలను కులాల పేరుతోను ,మతాల పేరుతోనూ, వర్గాల పేరుతోనూ విభజిస్తూ దేశాన్ని బలహీన పరచుటకు ప్రయత్నిస్తున్నారు. దానిని తిప్పి కొట్టే విధంగా భారతదేశంలోని ప్రజలందరూ మతాలకు, కులాలకు వర్గాలకు అతీతంగా త్రివర్ణ పతాకం కింద ఈ దేశ సమైక్యతను సమగ్రతను కాపాడుటకు మేమందరము ఒకటిగా ఉన్నాము అని తెలియజేయడంకు గాను ఈరోజు ఈ యొక్క తిరంగా యాత్ర చేయడం జరిగింది .దీని ద్వారా దేశంలోని విచ్ఛిన్నకర శక్తులకు ,విదేశీ శక్తులకు మా యొక్క ఐక్యతను దెబ్బతీసే శక్తి ఎవరికీ లేదని చెప్పి తెలియజేస్తూ అలాంటి ప్రయత్నాలు ఎవరు చేసినా ఎప్పుడు చేసినా ఐక్యంగా ప్రతిగడిస్తామని సంకేతాన్నిస్తూ మేమంతా ఒకటే అని ఈ ప్రదర్శన ద్వారా తెలియజేసినాము. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి నూనె సులోచన, నియోజకవర్గం జాయింట్, కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య, మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు,రాష్ట్రనాయకులు ఓరుగంటి కిట్టు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓరుగంటి పురుషోత్తం, జె ల్లా జనార్ధన్, నాగేంద్ర చారి ,వంగాల పిచ్చయ్య సాయి శర్మ, సెల్లా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సంపేట భాగ్యరాజు, దుగ్గి వెంకటేష్, పైడిమర్రి సతీష్, నాగేశ్వరరావు, రామారావు ఈశ్వర్ రావు వినాయకరావు, మతీన్ హుస్సేన్ యల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## "ఆరోగ్య మహిళ"ను సద్వినియోగం చేసుకోవాలి



–మండల వైద్యాధికారి ప్రవంతి

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 13 నిజం చెపుతాం:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళ, శనివారాల్లో నిర్వహిస్తున్న "ఆరోగ్య మహిళ"ను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి ప్రవంతి అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలను పరీక్షిస్తూ ఆమె మాట్లాడుతూ 'మహిళ ఆరోగ్యం-ఇంటి సౌభాగ్యం' అనే లక్ష్యంతో మహిళలు ముఖ్యంగా ఎదుర్కొంటున్న ఎనిమిది ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి, చికిత్స అందిస్తున్నట్లు, తీరిక లేకనో, భయం కారణంగానో, సరైన అవగాహన లేకనో, సొంతంగా ఆస్పత్రికి వెళ్లలేకనో, ఇతర కారణాలతోనో తమ అనారోగ్య సమస్యలను బయటపెట్టుకోరని, దీంతో వారి ఆరోగ్య సమస్యలు ముదిరి, పెద్ద వ్యాధులకు దారి తీస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఓపి 81 నమోదైనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శశిరేఖ, సూపర్వైజర్ జానకమ్మ, ఎంఎల్ హెచ్పిలు ఝాన్సి, పూజ, ప్రియాంక, అనుష, ల్యాబ్ టెక్నీషియన్ హేమబాయి, ఏఎన్ఎంలు వీరమ్మ, సుభద్ర, రేణుక, జయశ్రీ, సైదమ్మ, మాధవి, దుర్గభవాని, ఫార్మసిస్టులు అనిల్, అనుష తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులపై దాడులను అరికట్టాలి




కలకత్తాలో వైద్యురాలిని రేప్ చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి – వైద్యుల రక్షణ కోసం దేశవ్యాప్తంగా చట్టం తీసుకుని రావాలి

సూర్యాపేట్ ఆగస్టు 13 నిజం చెపుతాం న్యూస్‌లి

కలకత్తాలో ట్రైనీ డాక్టర్ ని రేప్ చేసి దారుణంగా హత్య చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట పట్టణంలో ఐఎమ్ ఎ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య కళాశాల విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామ్మూర్తి యాదవ్, రమేష్ నాయక్ లు మాట్లాడుతూ కలకత్తా లో వైద్యురాలిపై దాడి చేసి హత్య చేయడం అత్యంత దారుణమని, దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. దేశవ్యాప్తంగా వైద్యుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకుని రావాలని అన్నారు. వైద్య కళాశాలలు, ఆసుపత్రులు పెరుగుతున్నాయి కాని సెక్యూరిటీ వ్యవస్థ లేదని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సెక్యూరిటీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సిసిటివిలు ఏర్పాటు చేయాలని అన్నారు. కలకత్తా సంఘటన లో న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని, వైద్య సేవలు నిలుపుదల చేస్తామని అన్నారు. నిందితుని కఠినంగా శిక్షించాలని గతంలో తెలంగాణ రాష్ట్రములో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితులను ఎన్ కౌంటర్ చేశారని, కలకత్తా సంఘటనలో నిందితుని కాల్చి చంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎమ్ ఎ సూర్యాపేట అధ్యక్షులు డాక్టర్ ఆనంద్, రమేష్ చంద్ర, వైద్యులు డాక్టర్ ప్రమీల, డాక్టర్ మాధవి రుద్ర, డాక్టర్ శాలిని డాక్టర్ శిరీష, సీనియర్ డాక్టర్ బి ఎం చంద్రశేఖర్ , మెడికల్ కళాశాల విద్యార్థులు, హౌస్ సర్జరీస్ వైద్య కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ పీఎంపీలకు బతుకు భరోసా కల్పించాలి

కార్పొరేట్ హాస్పిటల్ లో క్యాష్ లెస్ వైద్య సౌకర్యం కల్పించాలి

20 ఏళ్ల అనుభవం ఉన్నవారికి సర్టిఫికెట్స్ అందజేయాలిలి

ఆర్ఎంపీ పీఎంపీల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకన్నలి

సూర్యాపేట ఆగస్టు 13 నిజం చెబుతాం న్యూస్

సూర్యాపేట : ఏ రకమైన గుర్తింపు లేకుండా బతుకుతున్న గ్రామీణ వైద్యులకు బతుకు భరోసా కల్పించాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జీవివి ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం బతుకు భరోసా సూర్యాపేట జిల్లా 12వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత 60 ఏళ్లుగా గ్రామీణ, పట్టణ, మురికివాడలలో అనుభవ పూర్వకంగానే తాము ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.గ్రామీణ వైద్యులకు కార్పొరేట్ హాస్పటల్ లో రూ.10 లక్షల క్యాష్ లెస్ వైద్య సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. 20 ఏళ్ల అనుభవం ఉన్న ఆర్ఎంపీలకు సర్టిఫికెట్స్ ఇచ్చి భరోసా కల్పించాలన్నారు. గ్రామీణ వైద్యులపై ఎన్ఎంసీ, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖల దాడులను నిరవధికంగా నిరోధించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి స్థాయికి మించిన వైద్యం చేసేవారికి తమ సంఘం సహకరించదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తాము రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందిస్తామని తెలిపారు. దశాబ్ద కాలంగా గుర్తింపు లేకుండా వైద్య సేవలు అందిస్తున్న తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు, సర్టిఫికెట్లు జారీ చేయుటకు అధ్యయనం చేయాలని ప్రసార మాధ్యమాల ద్వారా అధికారులను ఆదేశించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసునూరి సత్యనారాయణ, కోశాధికారి ఎండి గఫార్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనరసయ్య, సూర్యాపేట జిల్లా సహా అధ్యక్షులు షేక్. రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి రాజేందర్,కోశాధికారి జేరిపోతుల లక్ష్మణ్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గూకంటి రాజబాబు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుప్పాల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాలో ఒక్కరోజే 438 కేసులు



నిజం చొప్పు అనంతపురం టౌన్ రిపోర్ట్ నాగేంద్ర ఆగష్టు 13

అనంతపురం జిల్లాలో రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై జిల్లా పోలీసులు కొరడా ఝులిపించారు. జిల్లా ఎస్పీ మురళికృష్ణ ఆదేశాల మేరకు, ఆగస్టు 12 సోమవారం నాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. త్రిబుల్ రైడింగ్, ఓవర్ లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర ఉల్లంఘన దారులపై 438 కేసులు నమోదు చేసి రూ. 1,02,530 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు

## టిడ్కో ఇళ్లలో అక్రమ లబ్ధిదారులను ఎరివేస్తాం : అనంత ఎమ్మెల్యే





నిజం చొప్పు అనంతపురం టౌన్ రిపోర్టర్ నాగేంద్ర ఆగష్టు 13

టీడ్కో ఇళ్లలో అక్రమ లబ్ధిదారులను ఏరిపారేసి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మంగళవారం నాడు చిన్మయనగర్ లోని టిడ్కో ఇళ్లను టీడీపీ నాయకులతో కలసి గృహ నిర్మాణాల పురోగతి పరిశీలిన చేశారు.ఐదేళ్ల క్రితం నిర్మాణాలు ఏ స్థితిలో ఉన్నాయో.. ఇప్పుడు అదే స్థితిలో ఉన్నాయి.కేవలం లబ్ధిదారులను మాత్రమే మార్చిపేదలకు అన్యాయం చేసి వైసీపీ నేతల్ని జాబితాలో చేర్చారు.80కోట్ల ఖర్చు పెడితే.. 2300 మంది లబ్ధిదారులకు నివాస గృహాలు అందుతాయి అని చెప్పారు. ఈ విషయాన్ని గృహనిర్మాణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణాలు పూర్తి చేస్తాము అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## బీజేపీనాయకుడు శ్రీరామ్ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఆగష్టు 13..

నిజం చెపుతాం న్యూస్...

కె. గంగవరం మండలం బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు పసుమర్తి శ్రీరామ్ మణికంఠ పుట్టినరోజు కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీరామ్ కి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పట్ల అవగాహనతో ఉండి ప్రజలకు సేవా చేసే విధంగా ముందుకు వెళ్లాలని శ్రీరామ్ కి సూచించారు.మంత్రి సుభాష్ కి శ్రీరామ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుదేటి బాబీ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాలను అభివృద్ధిచేయాలి- ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం ఆగష్టు 13, (నిజం చెపుతాం ప్రతినిధి) : గ్రామపంచాయతీలో ఉండే చెత్త సంపద కేంద్రాలను అభివృద్ధి చేసి గ్రామాల్లో పారిశుధ్యం తొలగించే చర్యలను చేపట్టడంలో సర్పంచులు కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచులకు కార్యదర్శులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నగ్రీన్ అంబాసిడర్ల గౌరవ వేతనాలు స్వచ్ఛభారత్ నుండి నేరుగా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. గ్రామాల్లో ఆరోగ్యం కాపాడేందుకు సర్పంచులు కార్యదర్శులు భాగస్వామ్యంతో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల ముందు విచ్చేసిన ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేయడంతో ఇంతవరకు ఎంపీడీవో గా పని చేసిన ఎం ఈశ్వరరావును ఎంఎల్ఏ విజయ్ చంద్ర దుశ్శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాముల నాయుడు, ఎంపీడీవో ఈశ్వరరావు, ఈఓపిఆర్డి కే కుమార్ వర్మ, టిడిపి నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ను సత్కరించిన ఎంఈవో 1సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల



పార్వతీపురం ఆగష్టు 13,(నిజం చెపుతాం ప్రతినిధి) : బలిజిపేట మండలంలో గత ఏడు నెలలుగా విధులు నిర్వహించి, తిరిగి స్వంత మండలానికి బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో రమేష్ నాయుడును బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1, ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపి రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోదుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గడచిన సాధారణ ఎన్నికల సమయం లో బలిజిపేట మండలం ఎంపిడివో గా విధుల్లో చేరిన రమేష్ నాయుడు మండల అభివృద్ధి కొరకు విశేషంగా కృషి చేశారని, ముఖ్యంగా విద్యాశాఖ కు ఎంతో తోడ్పాటును, సహకారాన్ని అందించారని అన్నారు.మండలంలో పని చేసిన కొద్దికాలంలోనే సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారని, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగుల పట్ల స్నేహ భావంతో మెలిగారని కొనియాడారు. భవిష్యత్తు లో జిల్లా స్థాయి అధికారిగా పదోన్నతి పొందాలని సామల ఆకాంక్షించారు.

## షీ టీమ్స్. పై అవగాహన సదస్సు

సూర్యాపేట్ ఆగస్టు 13 నిజం చెపుతా%శీ% న్యూస్‌లి

గౌరవనీయులు సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సూర్యపేట షీ టీం ఎస్ఐ నీలిమ మేడం సూర్యాపేట పట్టణంలో గల 60 రోడ్ లో శ్రీ నారాయణ జూనియర్ కాలేజీలో 200 మంది బాలికలకు షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ మత్తు పదార్థాలు మరియు గంజాయి.%ఱఖటవ% యాప్ పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.సూర్యాపేట షీ టీం ఎస్సై నీలిమ మేడం మాట్లాడుతూ జిల్లాలి ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో మహిళ రక్షణపై మత్తు పదార్థాలు మరియు గంజాయిలపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థినిలు సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, %ూువీ% కార్డ్ వివరాలు, %ూూ% వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. సైబర్ మోసాలపైలి 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై ప్రతి మహిళ సెల్ఫోన్లో టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని కోరినారు 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, భరోసా సెంటర్ నుండి మౌనిక మేడం మరియు శృతి మేడం మరియు పాఠశాల నారాయణ కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేసినారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## బీబీపేట్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా వైద్య అధికారి డా సంధ్యా రాణి



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ఆగస్టు 13(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని బీబీపేట్ ప్రభుత్వ పాఠశాల లో సోమవారం మధ్యాన భోజనం చేశిన 24 మంది విద్యార్థులు అశ్వస్థ కు గురై నారాయణ ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేరి చికిత్స పొందారు ఈ విషయమై జిల్లా వైద్య అధికారి డా సంధ్యా రాణి మంగళవారం నాడు ఆసుపత్రి. మరియు బీబీ పేట్ పాఠశాలను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొన్నారు.. ఇందులో 20 మంది పిల్లల ఆరోగ్యం కుదుట పడడం తో డిచార్జి చేసి పంపాము అన్నారు. ఇంకా 4 గురి పిల్లల ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉందని వారిని ఈ రోజు డీఛార్జ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరేండెంట్ డా రమేష్. ఎమ్ ఓ పి ఎచ్ సి సిర్గాపూర్ డా ప్రతిభ.శ్రీనివాస్ వైద్య సహాయకులు భాస్కర్.. రాంచందర్. ఏ ఎన్ ఎమ్ లు జయ. ఆశ కార్యకర్తలు. సిబ్బంది. ఉన్నారు

## ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి ఆర్థిక సహాయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13( నిజం న్యూస్)మల్లాపూర్ డివిజన్ కి చెందిన మచ్చ శ్రీనివాస్ కుమార్తె మచ్చ తన్మయి కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్ బి నగర్ లో ఎంబీబీఎస్ 3 వ సంవత్సరం చదువుతుంది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/- రూపాయల చెక్కును డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి



వెల్గటూర్ ఆగస్టు 13(నిజం చెపుతాం ) వెల్గటూరు మండలంలోని కుమ్మరపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి పాఠశాల యొక్క పరిశు భ్రతను, అదేవిదంగా చుట్టూ ఉన్నటువంటి పరిసరాలను పర్యవేక్షణ చేశారు.పాఠశాలకు సంబందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పూదారి రమేష్, తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి,సందీప్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్,తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి



### - సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

వనపర్తి బ్యూరో 13 ఆగస్టు (నిజం న్యూస్) : వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం ముందు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా ఆంజనేయులు ప్రసంగిస్తూ వనపర్తి పట్టణంలో తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజల కోసం మురికి పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులకు జూలై నెల వేతనాలు ఆగస్టు నెల 13వ తేదీ వచ్చిన ఇవ్వలేదని పంద్రాగస్టు ఒకరోజు మాత్రమే ఉన్నది. వేతనాలు లేకుండా బతకడం ఎలా, తిండి ఎలా ?కాబట్టి "తిండి పెట్టండి -పని చెప్పండి అని, ఆగదు ఆగదు ఈ పోరాటం ఆకలి మంటలు మా పోరాటమని పెద్ద పెట్టనా నినాదాలు చేశారు. అనంతరం పుట్టాంజనేయులు మాట్లాడుతూ జూలై నెల వేతనాలు వెంటనే చెల్లించాలని, పంద్రాగస్టు రోజు సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనెలు ఇవ్వాలని పనిముట్లు ఇవ్వాలని, సేఫ్టీ మెజర్స్ ఇవ్వాలని, కాళ్లకు నీకు బూట్లు, చేతులకు గ్లౌజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం బట్టలిచ్చి కొట్టుగూళ్ళు మార్చార ని ఎన్నిసార్లు అడిగినా ఇప్పటివరకు కుట్టు కూళ్ళు ఇవ్వలేదు అన్నారు. వాటికి పరలు ఇచ్చి కట్టెలు ఇవ్వడం లేదని విమర్శించారు. కాబట్టి పనిముట్లు అన్నీ కూడా వెంటనే చెల్లించాలని హెచ్చరించారు. ఈఎస్ఐ కార్డులు ఉన్న ఉపయోగం లేకుండా పోయింది. వెంటనే ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం వనపర్తి మున్సిపల్ కమిషనర్ గారికి కలిసి చర్చించడం జరిగింది. కమిషనర్ గారు వెంటనే జీతాలు ఇస్తానని హామీ ఇచ్చారు. జీతాలు ఇవ్వకపోతే ఆగస్టు 15న నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటి అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఎం. చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ గౌరవాధ్యక్షులు గడ్డం కురుమయ్య, పట్టణ అధ్యక్షులు మౌలాలు, ప్రధాన కార్యదర్శి పి .గోపాల్, పట్టణ నాయకులు కే.మన్యం, సుమన్, జి .బాలస్వామి, భగవంతు, జి .రవి, బాలు, శేఖర్, జయమ్మ, చిట్టెమ్మ ,సుశీలమ్మ, జయలక్ష్మి , రేణుక తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలను ప్రక్షాళన చేస్తాం... నిధులు సమకూరుస్తాం

**- మంత్రులు, ఎమ్మెల్యేలు నెలకొక రోజు గురుకులాల పర్యటన**

**- గురుకుల భవన నిర్మాణాలకు బడ్జెట్లో రూ.5 వేల కోట్లు**

**- గురుకుల భవన నిర్మాణాలను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం**

**- పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు తక్షణమే రూ. 50 లక్షలు మంజూరు**

**- గురుకుల విద్యార్థులకు మంచాలు బెడ్స్ ఉండాల్సిందే, ప్రతిపాదనలు పంపితే నిధులు ఇస్తాం.**

**- పెద్దాపూర్ లో విద్యార్థుల మృతి ప్రభుత్వాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది**

**- పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**- కుమారులను కోల్పోయి కంటతడి పెట్టిన తల్లిదండ్రులను ఓదార్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్**



జగిత్యాల జిల్లా కోరుట్ల ఆగస్ట్ 13 (నిజాం చెపుతా%శీ%) న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలను ప్రక్షాళన చేసి ప్రాంగణాలను అత్యంత పరిశుభ్రతగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన నిధులను సమకూర్చుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నెలలో ఒక రోజున రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు శాసనసభ్యులు గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో భోజనం చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు, డిఎంహెచ్వోలు సైతం నెలలో ఒక రోజున గురుకుల పాఠశాలలో బస చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంగళవారం డిప్యూటీ సీఎం సందర్శించారు. గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల మృతి నలుగురు విద్యార్థుల అస్వస్థతకు సంబంధించిన కారణాల గురించి విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. తీవ్ర దుక్క సాగరంలో ఉన్న తల్లిదండ్రుల ఆవేదనను చూసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టుకున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఓదార్చిన అనంతరం వారితో సమావేశమయ్యారు అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ పెట్టడానికి ముందు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులను తెలుసుకొని విద్యా, వైద్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ వార్షిక బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా గురుకుల పాఠశాలల పక్క భవనాల నిర్మాణం కోసం ఈ బడ్జెట్ లో ప్రజా ప్రభుత్వం రూ. 5వేల కోట్లు కేటాయించిందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత పాలకులు గురుకుల పాఠశాలల పక్కా భవనాల నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా అర కొర వసతుల మధ్యన నేడు విద్యార్థులు అనుభవిస్తున్న దుస్థితి అని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల పక్క భవనాల నిర్మాణం కొరకు గత ప్రభుత్వం 2015 -16 ఆర్థిక సంవత్సరంలో 197 కోట్ల కేటాయించగా 2016 17 ఆర్థిక సంవత్సరం నాటికి 116 కోట్ల రూపాయలకు కుదించిందన్నారు. 2018- 19 సంవత్సరంలో రూ. 79 కోట్లు, 2019-20 వార్షిక సంవత్సరంలో 70 కోట్లు, 2020-21 వార్షిక సంవత్సరంలో కేవలం 11 కోట్లు, 2021-22 వార్షిక సంవత్సరంలో 9 కోట్లు, 2022-23 వార్షిక సంవత్సరంలో ఏడు కోట్లు, 2023 24 వార్షిక సంవత్సరానికి మూడు కోట్లు మాత్రమే కేటాయించిందని వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మానవ వనరులను అభివృద్ధి చేసుకోవాలని ప్రపంచంతో పోటీపడే విద్యను అందించాలని విద్యకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి గొప్ప ఆలోచనతో ముందుకెళ్తున్న తరుణంలో పెద్దాపూర్ లో ఇద్దరు విద్యార్థులను కోల్పోవడం ప్రజా ప్రభుత్వాన్ని తీవ్రంగా కలిచివేసిందని బాధపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో పక్క భవనాల నిర్మాణం కోసం కావలసిన నిధులు, భవనాల నిర్మాణ కావలసిన స్థల సేకరణకు అయ్యే నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లోనే ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు హెల్త్ కార్డ్స్ ఉండేదనీ, ప్రతి నెల డాక్టర్లు వచ్చి వారి ఆరోగ్యాన్ని చెక్ చేసి కార్డులో రాసే వారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్లో నే పారామెడికల్ స్టాఫ్ ఉండేవారని. అ విధానాన్ని తిరిగి తీసుకురావాలని గురుకులాల సెక్రటరీని ఆదేశించారు

### విద్యార్థుల డైట్ చార్జీల పెంపునకు కమిటీ వేస్తాం...

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచడానికి త్వరలోనే అధికారులతో కమిటీ వేస్తామని ప్రకటించారు. కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత డైట్ చార్జీలను పెంచుతామని వెల్లడించారు. గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి నేలపైన పడుకోవడానికి వీలులేదని కచ్చితంగా మంచం, బెడ్, బెడ్ షీట్ ను ప్రభుత్వ సమకూర్చుతుందని ఇందుకోసం ప్రతిపాదనలు పంపితే నిధులు విడుదల చేస్తామని గురుకులాల సెక్రటరీ రమణ కుమార్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గురుకులంలో అత్యవసర ఔషధాలు, పారా మెడికల్ స్టాఫ్, కుక్కకాటు, పాముకాటుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గురుకులాల సెక్రెటరీని ఆదేశించారు. శుచి, శుభ్రత పాటిస్తూ నాణ్యత గల ఆహారాన్ని అందించాలని సూచించారు. ప్రతి గురుకుల పాఠశాలలో టాయిలెట్స్, బాత్రూమ్స్ విద్యార్థులకు అనువుగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సమృద్ధిగా నీరు, విద్యుత్తు, గురుకుల పాఠశాలకు కావలసిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ఈజీఎస్ పనుల కింద గురుకుల పాఠశాలలో చెత్తా, చెదారం పిచ్చి మొక్కలు తొలగించి, పండ్లు, ఔషధ మొక్కలు నాటించాలని చెప్పారు. గురుకులాల్లో పనిచేసే వార్డెన్స్, టీచర్స్, పారామెడికల్ సిబ్బంది రాత్రి సమయాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

### పెద్దాపూర్ పాఠశాలకు 50 లక్షలు మంజూరు.....

పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రాంగణంలో నీటి కుంటలు, చెత్తాచెదారం లేకుండా అభివృద్ధి చేయడానికి, టాయిలెట్స్ నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 50 లక్షలు మంజూరు చేశామన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డార్మీటరీ, డైనింగ్ హాల్స్, భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించిన వెంటనే ఒక్కరోజు ఆలస్యం చేయకుండా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 12 ఎకరాలు ఉన్న పెద్దాపూర్ పాఠశాలలో భవన నిర్మాణం కోసం 2020-21 వార్షిక సంవత్సరంలో నిధులు మంజూరు చేసి విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్ అర్ధాంతరంగా పనులను ఆపి వేసినట్లు అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసిన వెంటనే ఆ నిధులు మా ప్రభుత్వం ఇస్తుందన్నారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని, నీటి కుంటలు చెత్తాచెదారం లేకుండా చూడాలని కలెక్టర్ ను ఆదేశించినట్లు చెప్పారు.

### విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండ...

మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా తో పాటు గురుకుల సొసైటీలో వారి విద్యా అర్హతకు అనుగుణంగా ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్టు చెప్పారు. మృతి చెందిన విద్యార్థుల పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దాని ఆధారంగా విచారణ ఉంటుందన్నారు.

## నల్ల చెరువులో కజ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- చెరువు పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళిక,**

**- చెరువులోని కబ్జాలను పూర్తిగా తొలగిస్తాం,**

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించటుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్ ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న , పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డి ,డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ,ఈఈ నాగేందర్ ,ఇరిగేషన్ ఏఈ పృథ్వి , బాకారం లక్ష్మణ్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి , పాశికంటి నాగరాజ్ ,దేవి రెడ్డి ,కంది శ్రవణ్ రెడ్డి ,ఆకారపు అరుణ్ , లూకాస్ సల్ల ప్రభాకర్ రెడ్డి ,విట్టల్ నాయక్ ,సీ డి వెంకట్ ,బాకారం అరుణ్ , బజారు నవీన్ గౌడ్,,ప్రశాంత్, చిన్నా, రంగుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ అధ్యక్షుడు ఏర్పాటుచేసిన వృక్షరూపణ కు ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కక్కిరెడ్డి చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)మంగళవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వెంకట్ రెడ్డి నగర్ లోని ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఫెవికాల్ చాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృక్షారోపణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మామిడి,దానిమ్మ,జామ, అల్లనేరేడు,పనస,పలురకాల పండ్ల మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పండ్ల మొక్కలు నాటిన ఫెవికాల్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఫెవికాల్ ప్రతినిధులు మారేపు రవిచారి, పోలాస కనకాచారి, కేతుజు రాఘవులు ,విశ్వనాధుల రామకృష్ణ ,వడ్ల శ్రీనివాస్, మారోజు శంకర్, తిప్పారం అనిల్ చారి,కట్కమోజు సతీష్,నిమ్మాని నరసింహ చారి , అజయ్ ఫిరోజ్,వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయికిరణ్ ,పీసరి శంకర్, ఆవుల సుధాకర్ ,ఎడమ నవీన్ రెడ్డి , ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ప్రతి ఇంటిపైనా తిరంగా జెండా ఎగరాలి

**- ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 13,( నిజం న్యూస్ )జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తన ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేశారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని అన్నారు ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తు చేసేందుకే మోదీ ఆదేశాల మేరకు ప్రతి ఏటా హర్ ఘర్ తిరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం,దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసి పుష్పార్చన వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, నాయకులు మచ్చేందర్ రెడ్డి,మండల ఓ బి సి అధ్యక్షుడు సత్యనారాయణ, కాసుల వెంకటేష్ గౌడ్, చీమల భాను యాదవ్, సాయిలు, మహేందర్ రెడ్డి, మహేష్, గుమ్మడి ప్రవీణ్,సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలి

**- బచ్చు రాము పట్టణ బిజెపి అధ్యక్షులు**





వనపర్తి బ్యూరో 13 ఆగస్టు (నిజం న్యూస్) : బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బచ్చురాం ఆధ్వర్యంలో ప్రధాని మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నారాయణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి పాల్గొని ప్రతి వార్డ్ కు జెండాలు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.15 ఆగస్టు రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ తర్వాత 77 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా 77 మీటర్ల జెండా కార్యక్రమం ర్యాలీ ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్క బిజెపి రాష్ట్ర నాయకులు పదాధికారులు వనపర్తి లోని కాలేజీలు స్టూడెంట్స్ బిజెపి కార్యకర్తలు జాతీయవాదులు, మేధావులు అభిమానులు, భూత్ అధ్యక్షులను పాల్గొనాలని వనపర్తి పట్టణ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు కుమారస్వామి పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు, మామిల్లపల్లి రాయన్న సాగర్, పీఎం రాము బొడ్డుపల్లి వెంకటయ్య లక్ష్మీనారాయణ రాజనగరం రవి శివ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో తెలుగు స్వతంత్ర సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13, (నిజం చెబుతాం:- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో మంగళవారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ దండు నీతి కిరణ్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని, సమరయోధులను స్మరించుకోవడం నేటి యువతకు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నందిపేట్ మండల కేంద్రంలో బిజెవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13, (నిజం చెపుతాం):-మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు విద్యార్థులలో, యువతలో దేశభక్తి నింపాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగాలో భాగంగా సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో నందిపేట్ మండల కేంద్రంలో 1000 మంది యువత, విద్యార్థులతో వివేకానంద చౌరస్తా నుండి మజీద్ వరకు జాతీయగీతాలతో, జాతీయ నాయకులను స్మరించుకుంటూ తిరంగా ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఆర్జీ -1 జిఎం చింతల శ్రీనివాసును ఘనంగా.. సన్మానించిన ఓసిపి- 5 అధికారులు




రామగుండం ఆగస్టు 13, నిజం న్యూస్ అర్జీ-1 ఏరియా జిఎం గా పదవీ బాధ్యతలు నిర్వహించి పదోన్నతి పై కార్పొరేట్, సేఫ్టీ సీఎం గా బదిలీపై వెళుతున్న చింతల శ్రీనివాస్ ను ఓసిపి -5 అధికారులు సిబ్బంది ఘనంగా జిఎంను సన్మానించి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ మేనేజర్ అనిల్ గబాలే ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వి రావు సింగరేణి సీఎం ఓఏఐ వైఎస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌళి తో పాటు ఇతర అధికారులు సిబ్బంది, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత!




రామగుండం ఆగస్టు 13, నిజం న్యూస్ పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో.. మందుల కొరత నెలకొన్నట్లు పలువురు పేషెంట్లు తెలిపారు. డాక్టర్లు రాసిన ఒకటి రెండు మినహా.. మిగతా మందులు అన్ని ప్రైవేటు మెడికల్ షాపులలో తెచ్చుకోవాల్సి వస్తుందని ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు అందరూ.. వాపోతున్నారు. దీనితో తమకు ఆర్థిక భారం తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీ,చాలని బతుకులతో.. నిరుపేదలు అనారోగ్యాల గురికావాల్సి వచ్చినప్పుడు, ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఇక్కడ కూడా ..మందులు లేవని వాపోతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి .. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ ను, నిరుపేదలను ఆదుకోవాలని వేడుకొనుచున్నారు.

# రామగుండం: ఎస్టీపీల నిర్మాణం కోసం నివాస స్థలాలు కూల్చి వేత



రామగుండం ఆగస్టు 13, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణ జనగామ శివారులలో ఇటీవల ఏర్పాటు చేసిన నివాసాలను రామగుండం (మున్సిపల్ కార్పొరేషన్) బల్దియా అధికారులు మంగళవారం రోజున కూల్చి వేస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో 100 కోట్లతో మురుగునీటిని శుభ్రం చేసే ఎస్టీపీలను నిర్మించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు కట్టుకున్న నివాసాలను, ప్రజలతో రాజీ కుదిర్చి ..కూల్చి వేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో.. గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న, 350 నివాస స్థలాలను నేలమట్టం చేస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే హామీతో తొలగించిన నివాసాల బాధితులకు మరో ప్రాంతంలో వీలైనంత తొందరగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కల్పించాలని, తమకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఒప్పుకున్న ప్రకారం, త్వరలోనే ఇంటి నిర్మాణం చేసి నిరుపేదలను ఆదుకోవాలని సిపిఎం నాయకులు యాకయ్య కోరారు. లేనిపక్షంలో ఎ లాంటి పోరాటాలకైనా.. సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# గుండెపోటుతో పదవ తరగతి విద్యార్థి మృతి



రామగుండం ఆగస్టు 13, నిజం న్యూస్. గుండె పోటుతో 10.వ తరగతి విద్యార్థిని చనిపోవడం బాధాకరం ఈదునూరి నర్సింగ్.అతి చిన్న వయసులో ఎన్ టి పి సి లోని సెయింట్ క్లేర్ హైస్కూల్ 10.వ తరగతి విద్యార్థిని సాహితీ గుండె పోటుతో..మృతి చెందడం చాల బాధాకరం.విద్యార్థిని సాహితీ తల్లి దండ్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ..ఆ కుటుంబానికి భగవంతుడు కొండంత ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా అతి చిన్న వయసులో గుండె పోటుతో..చనిపోయిన వారి సంఖ్య రోజు రోజు కు పెరిగి పోతున్న నేపథ్యంలో.. గోదావరిఖని లో 10. వ తరగతి విద్యార్థిని సాహితీ చనిపోవడం బాధాకరం, ఈ గుండెపోటు మరణాల దృష్ట్యా.. పిల్లల ఆహారపు అలవాట్ల పై తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి, పాఠశాలలో మరియు కళాశాలలో..గుండె పోటు సంబంధించి అవగాహన కల్పించాలి. (సీ పీ ఆర్ విధానం పై) అలాగే ,విద్యార్థిని విద్యార్థులపై ఉపాధ్యాయులు ఒత్తిడి పెంచ వద్దని ఆయా విద్య సంస్థల యాజమాన్యాలను కోరుతున్నాము.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ ఘటన



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు 13: ఆస్తి కోసం కన్నతండ్రిపై చిన్న కూతురు మరియు దత్తత తీసుకున్న అల్లుడు దాడికి పాల్పడిన సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం...సింగరేణి రిటైర్డ్ కార్మికుడు వేల్పుల మల్లేష్ ను అతని చిన్న కూతురు మహేశ్వరి మరియు దత్తత తీసుకున్న అల్లుడు లక్ష్మారెడ్డి, నలుగురు గుర్తుతెలియని వ్యక్తులతో, ఇంట్లో ఒంటరిగా ఉంటున్న మల్లేష్ పై దాడి చేసి చంపేయాలని ప్రయత్నించారు. మల్లేష్ ను తీవ్రంగా కొట్టడంతో అతని రెండు కాళ్లు విరిగిపోయాయి స్థానికుల సమాచారంతో వెంటనే చేరుకున్న 108 అంబులెన్స్ లో వేల్పుల మల్లేష్ ను భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించి చికిత్సను అందించారు.

# తెరపైకి ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల విద్యార్హత నిబంధన

**- పరోక్షంగా పెత్తనం చెలాయిస్తున్న వారికి చెక్.**

**- కేంద్రం సూచనకు రాష్టం అంగీకారం**








బయ్యారం :ఆగష్టు. 13.(నిజం చెపుతాం)పదో తరగతి పాస్ కాకపోతే ఇక స్థానిక ప్రజాప్రతినిధిగా ఎన్నిక కాలేరు.సర్పంచ్ మొద లుకుని జెడ్పీటీసీ సభ్యుల వరకు పంచాయతీరాజ్ వ్యవ స్థలో విద్యార్హతలు ప్రవేశపెడుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో మరో ఒకటీ,రెండు నెలల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీ చేయాలంటే అభ్యర్థులు కచ్చితంగా కనీస విద్యార్హత కలిగి ఉండాల్సిందే. ప్రాథమికంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఈ నిబంధనలు వర్తింప చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. నిరక్షరాస్యులను సర్పంచ్ లుగా గెలిపించుకుని పరోక్షంగా పెత్తనం చెలా యిస్తున్న వారి ఆగడాలకు కాలం చెల్లినట్లే. ఇదే నిజమైతే ఇక గ్రామ పంచాయతీలో అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులను సర్పంచ్ లుగా గెలిపించుకుని పరోక్షంగా పెత్తనం చెలాయిస్తున్న షాడో పాలకులకు కాలం చెల్లినట్లే. మరీ ముఖ్యంగా మహిళల విషయంలో భర్తలు ప్రత్యక్షంగా పంచాయతీ పాలన సాగిస్తున్నారన్న ఆరోపణల దృష్ట్యా కేంద్రం తీసుకున్న నిర్ణయం ఒక రకంగా గ్రామ స్థాయిలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఇటీవల పాలన పరమైన సంస్కరణల్లో భాగంగా దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పంచాయతీ ఎన్నికలకు ఈ విధానం అమలైతే దాని స్పందన బట్టి ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు వర్తింపచేసే అవకాశాలు ఉన్నాయి.

### షాడో పాలనలో చిక్కులెన్నో.... షాడోల రాజకీయ మనుగడ ప్రశ్నార్ధకం...!?

పంచాయతీల్లో అమలు చేస్తున్న రిజర్వేషన్ పద్ధతి వల్ల గ్రామాల్లో పలుకుబడి ఉన్న వ్యక్తులు తమకు నచ్చిన అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులను ఎంపిక చేసుకుని సర్పంచ్ లుగా గెలిపించుకుంటూ పరోక్షంగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తున్నారు. మరీ ముఖ్యంగా ఎవరికి లేని విధంగా ప్రభుత్వం సర్పంచ్ లకు చెక్ పవర్ ఇవ్వడంతో గ్రామానికి కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ల రూపంలో అందే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులపై కూడా సర్పంచ్ లదే పూర్తి అధికారం. అయితే చెక్ పవర్ ఉన్నప్పటికీ సరైన పరిజ్ఞానం లేని సర్పంచ్ లతో తమ వెన్నంటి ఉన్న నాయకులు చెప్పినట్లు వింటూ నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు అనేక సందర్భాల్లో తేటతెల్లమైంది. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ ఉన్న గ్రామాల్లో మెజార్టీ సర్పంచ్ లు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మారి వారి భర్తల చేతుల్లో గ్రామ పాలన కొనసాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ లుగా ఎన్నికయ్యే వారికి కనీస విద్యార్హతలను నిర్దేశించడం ద్వారా సమస్యలను ఆకలింపు చేసుకోవడంతో పాటు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే వెసలుబాటు ఉంటుందన్న ఉద్దేశ్యంతో ఈ ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. రాష్ట ప్రభుత్వం చెపుతున్న 500లోపు జనాభా కలిగిన పల్లెలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన విషయం తెలిసిందే తద్వారా చిన్న పంచాయితీలు అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు మురళీధర్ ఆధ్వర్యంలో సులభ గణిత పుస్తకాల పంపిణీ

చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 13(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6,7 తరగతులకు చెందిన 60 మంది విద్యార్థులకు ములుగు జిల్లా పత్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ తాను స్వయంగా రచించి,రూపొందించిన ఎన్రిచ్మెంట్ ఇన్ బేసిక్ ఆపరేషన్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అను గణిత పుస్తకాన్ని ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ చేతల మీదుగా అందించారు. ఆరు,ఏడు తరగతులకు సులభ రీతిలో గణిత సమస్యలు అర్థమయ్యేలా, వివిధ గణిత ప్రక్రియల పైన సమస్యలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జయ మాట్లాడుతూ గణితమంటే పిల్లలు భయాన్ని పోగొట్టుకోవాలని, ఇష్టాన్ని పెంచుకోవాలని, మురళీధర్ గారు ఇచ్చిన పుస్తకాన్ని ఉపయోగించు కుని గణిత సమస్యలను సులువుగా సాధించాలన్నారు. గణిత రంగంలో భారతీయులు చేసిన కృషి నేటికీ ప్రపంచమంతా అంగీకరించి గుర్తిస్తున్నారని,ప్రస్తుతం అరబిక్ అంకెలుగా గుర్తింపు పొందిన 1,2,3 పద్ధతి అంకెలు భారతదేశం రూపొందించినవే అన్నారు. సున్నాను మొట్ట మొదటిగా లెక్కలలో వాడింది భారతీయులేనని,బ్రహ్మగుప్తుని తర్వాత 500 సంవత్సరాలకు భాస్కరాచార్యుడు, లీలావతి వంటి వారు గణితంలో విప్లవాత్మ కమయిన మార్పులు తెచ్చారని, శ్రీనివాస రామానుజన్ శకుంతల దేవి వంటి వారు గణితానికి నిరుపమాన సేవలు అందించారన్నారు. వీరు సూచించిన సిద్ధాంతాలు లేకుంటే ప్రపంచంలో ఈనాడు ఆధునిక గణితం అభివృద్ధి వీలయ్యేది కాదన్నారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు గణితం పట్ల ఇష్టం పెంచుకొని, వివిధ గణిత పోటీలలో తమ ప్రతిభను చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు,ఉదయ్ కుమార్, మొగిలి, జి.సుందర్, కె.మాధవి,సిహెచ్ మాధవి,రమాదేవి, వర్దెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన



బయ్యారం :ఆగస్టు.13.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు,నామాలపాడు ఏకలవ్య హైస్కూల్ (హాస్టల్) తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు డైనింగ్ హాల్, కిచెన్, క్లాస్ రూమ్స్ ,గ్రౌండ్, లను చూసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు,గంధంపల్లి, బయ్యారం, ఇరుసులపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తెలుపుతూ మాత్రలు అందించాలని సూచించారు,ఫైలేరియా (ఏండిఏ) బోదకాలు నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు,ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, సిబ్బంది హాజరు వివరాలు, మందుల స్టాక్ వివరాలను, ఓపి, ఐపి రిజిస్టర్, తనిఖీ చేశారు,ఈ తనిఖీల్లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో దైవదినం, ఆర్ సి ఓ హరి సింగ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్ సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కమ్యూనిస్టు అమరులు ప్రజల మదిలో నిత్యం స్ఫూర్తి ప్రధాతలుగా నిలుస్తారు

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)కమ్యూనిస్టు పార్టీలో ప్రజల కోసం పోరాటాలు నిర్వహించి అమరులైన లియాకత్ లాంటి నాయకులు ప్రజల మదిలో స్ఫూర్తి ప్రదాతలుగా చిరస్థాయిగా నిలుస్తారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ కొరవి మండల సమితి ఆధ్వర్యంలో లియాకతలి 20వ వర్ధంతిని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, రెండు దశాబ్దాల కాలం పూర్తయిన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు సలిపి, కార్మిక సంఘాలను ఏర్పాటుచేసి వారి హక్కులను సాధించి, పార్టీ శ్రేణులకు ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నా అని ముందు వరుసలో నిలిచిన లియాకత్ లాంటి నాయకులు నేటి తరానికి ఆదర్శప్రాయులని అన్నారు.ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా కష్టాలు ఎదుర్కొని పదవులు రాకపోయినా నిస్వార్థముతో ప్రజల హక్కుల కోసం నిలబడే నాయకులు కేవలం కమ్యూనిస్టులని వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న తురక రమేష్, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, కొంత సత్యం,అప్పల వెంకన్న బొల్లం ఉప్పలయ్య కరణం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)మహబూబాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన 103మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మొత్తం 1 కోటి 3లక్షల 11వేల 948 రూపాయలను అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్. డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్ద మొత్తంలో ఈ మహబూబాబాద్ మండల కేంద్రనికి 103 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు రావడం చాలా సంతోషకరం అన్నారు.

# గోదావరిఖని పట్టణంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో...తిరంగా ర్యాలీ




నిజం న్యూస్. రామగుండం ఆగస్టు 13. గోదావరిఖని దేశ ప్రధాని నరేంద్ర మోది ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో.. భాగంగా పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బిజెపి పార్టీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో.. కాషాయ శ్రేణులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయం నుంచి బిజెపి పార్టీ శ్రేణులతో పాటు ,యువకులు, విద్యార్థులు మూడు రంగుల జెండాలతో గోదావరిఖని పట్టణ చౌరస్తా వరకు ,పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వందేమాతరం అంటూ దేశభక్తిని చాటుతూ.. త్రివర్ణ పతాకంలతో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని, విజయవంతం చేశారు.

# బయ్యారం మండలంలో ఆకస్మిక తనిఖీలు

**- జిల్లా కలెక్టర్ అద్వైజ్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, బయ్యారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు,నామాలపాడు ఏకలవ్య హైస్కూల్ (హాస్టల్) తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్, క్లాస్ రూమ్స్ ,గ్రౌండ్, లను చూసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు,గంధంపల్లి, బయ్యారం, ఇరుసులపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తెలుపుతూ మాత్రలు అందించాలని సూచించారు,ఫైలేరియా (ఏండిఏ) బోదకాలు నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు,ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, సిబ్బంది హాజరు వివరాలు, మందుల స్టాక్ వివరాలను, ఓపి, ఐపి రిజిస్టర్, తనిఖీ చేశారు,ఈ తనిఖీల్లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో దైవదినం, ఆర్ సి ఓ హరి సింగ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్ సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 28.43 కోట్లతో నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన



**- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 13,( నిజం న్యూస్)మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమృత్ 2.0 లో భాగంగా మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలకు 28.43 కోట్లతో నీటి సరఫరా పథకానికి మంగళవారం శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ,ఎమ్మెల్సీ తక్కాలపల్లి రవీంద్రావు ,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## రౌడీ షీటర్ల పై పోలీస్ నిఘా. తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పోలీస్ సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్లకు తొర్రుర్ సీఐ జగదీష్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూ తాగాదలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగాతీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్.ఐ పిల్లల రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం: లింగాపూర్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన రామగుండం మాజీ శాసనసభ్యులు,బి ఆర్ ఎస్ పార్టీ కోరు కంటి చందర్



రామగుండం ఆగస్టు 13, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గం లో ని,అంతర్గ%శీ% మండలం లింగాపూర్ గ్రామంలోని తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నిమ్మ రాజుల సాగర్ కు శస్త్ర చికిత్స జరిగినందున మంగళవారం రోజున లింగాపుర%శీ% వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడగి తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు ,కోరు కంటి చందర్.అలాగే రామగుండం పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గూడూరు వెంకన్న తండ్రి, గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులనందున ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరపర్శించడం జరిగింది. అలాగే హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆదర్శ్ నగర్ లో గల కీర్తిశేషులు దయా రాజారాం గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులైనందున వారి యొక్క నివాసానికి వెళ్లి కీర్తిశేషులు రాజారా%శీ% భార్య పిల్లలను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్,అంతర్గాం మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, నారాయణదాసు మారుతి,మాజీ సర్పంచ్ మేకల పోచం,అర్షనపల్లి శ్రీనివాస్,కత్తెర మల్ల నర్సింగ్,దాముఖ వంశీ, ఎండి అతారుద్దీన్,ఎండి హామీద్,తాజ్,అర్షణపల్లి శ్రీకాంత్,కత్తెరమళ్ళ మల్లేష్ కార్పొరేషన్ నాయకులు కుడుదుల శ్రీనివాస్,పాలడుగుల కనకయ్య, వడ్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు,

## మహాదేవపూర్ బీజేవైఎం ఆధ్వర్యంలో జాతీయ జెండా తో తిరంగా యాత్ర



మహాదేవపూర్ (భూపాలపల్లి) ఆగస్టు13 (నిజం చెపుతాం న్యూస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టతమాకంగా చేపట్టిన హర్ గర్ తిరంగా యాత్రలో భాగంగా 78 వ స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో గవర్నమెంట్ హై స్కూల్ బాలురు, బాలికలు , జూనియర్ కళాశాల విద్యార్థులతో (సుమారు 1000 మందితో ) 500 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా యాత్ర చౌరస్తా మీదుగా, పాత అంగడి బజారు మీదుగా, రాజిరెడ్డి మూల మీదుగా , బస్టాండ్ సమీపంలోని వివేకానంద విగ్రహం వరకు తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేవైఎం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ బీజేపీ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లింగపెల్లి జోగేశ్వర్ రావు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పొట్లసిరి శ్రీకాంత్ బీజేపీ నాయకులు శ్రీమన్నారాయణ,మంథని రాజేందర్ అంకరి రాజేందర్ బీజేవైఎం సంపత్ సాయి పూర్ణచందర్ రాజు లు సోషల్ మీడియా ఇంచార్జి బల్ల శ్రవణ్ ,స్కూల్ టీచర్స్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణ మాదిగ జేఏసీ అధ్యకుషుడు ఎంపిక



సిరిసిల్ల టౌన్ ఆగస్టు 13(నిజం చెబుతాము) మాదిగ జేఏసి వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి గారి అనుమతి తో సిరిసిల్ల పట్టణ మాదిగ జేఏసి అధ్యక్షుడిగా పంగ శ్రవణ్ బాబు ను నియామకం జరిగిందిఈ నియామకం నేటినుండి అమలులో ఉంటుంది.

## టెక్స్ టైల్ పార్క్ కార్మికుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

**- ఒక వైపు ఉపాధి లేక, మరో వైపు యారన్ సబ్సిడీ డబ్బులు రాక అవస్థలు పడుతున్న కార్మికులు:**
**- టెక్స్ టైల్ పార్క్ లో కార్మికులకు ఉపాధి కల్పించి యారన్ సబ్సిడీ డబ్బులు అందించాలని:**
**- ఆగస్టు16న టెక్స్ టైల్ పార్క్ బంద్ దీక్షను విజయ వంతం చెయండి:**
**- సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ పిలుపు:**



తంగళ్లపల్లి, ఆగస్ట్13, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ లో యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం టెక్స్ టైల్ పార్క్ కార్మికుల సమస్యలను పట్టించు కోవడం లేదని మండి పడ్డారు. టెక్స్ టైల్ పార్క్ లో ఒక వైపు ఉపాధి లేక మరో వైపు బతుకమ్మ చీరల10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులు రాక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని, టెక్స్ టైల్ పార్క్ లో కార్మికులకు రావలసిన10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులు కాలయాపన చేయకుండా వెంటనే అందించాలని సంబంధిత చేనేత జౌళి శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కి, హైదరాబాద్ చేనేత జౌళి శాఖ కమిషనర్ మేడం కి పలుమార్లు కలిసి వినతి పత్రాలు అందించిన కూడా సబ్సిడీ అందించడంలో కాలయాపన జరుగుతుంధని అన్నారు. కార్మికుల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన టెక్స్ టైల్ పార్కులో యజమానులు ప్రభుత్వ ఆర్డర్లు వచ్చినప్పుడు మాత్రమే పరిశ్రమలను నడిపిస్తున్నారని, లేక పోతే బందు పెడుతున్నారని దీని వలన కార్మికులకు సరియైన ఉపాధి దొరకక చస్తూ బతికే పరిస్థితి నెలకొన్నదని, ఉపాధి, సబ్సిడీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించు కోవడంలో భాగంగానే ఆగస్టు16 శుక్రవారం ఒక రోజు టెక్స్ టైల్ పార్క్ బంద్, పార్క్ గేట్ ముందు దీక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలలో టెక్స్ టైల్ పార్క్ లో పని చేస్తున్న కార్మికులందరూ తప్ప కుండా పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కల శ్రీనివాస్, గడ్డం రాజశేఖర్, కారంపురి మహేష్, మేఘ ఆంజనేయులు, గోవిందు నాగయ్య, గోనె నరేష్, పులి రమేష్, కూచన రాజేష్, శ్రీకాంత్, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రభాకర్, సంపత్, ఆంజనేయులు, గణేష్, రాజేంద్రప్రసాద్, సాయి, జగదీష్, కిషన్, భూమయ్య, వెంకటేష్, నరహరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ కు అధిక నిధులు కేటాయించాలి

**- మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



మహేశ్వరం, ఆగస్టు 13 నిజం, న్యూస్ ప్రతినిధి:పేదల ఆరోగ్యానికి భరోసా నిచ్చే సీఎంఆర్ఎఫ్ కు అధిక నిధులను కేటాయించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మీర్పేట్ లోని జిల్లేలగూడ లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మహేశ్వరం మండలానికి చెందిన 65 మంది లబ్ధిదారులకు 19,98,500 రూపాయల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలకు న్యాయం చేసే విధంగా సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన నిధులను ఎక్కువ శాతం నిధులను కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు ఆమె తెలిపారు. కొత్తగా నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ఎక్కువ శాతం నిధులను కేటాయించాలని ఆమె పేర్కొన్నారు. అరకొర నిధులతో పేదలను ఇబ్బందుల పాలు చేయకూడదని ఆమె తెలిపారు. అనంతరం జిల్లెలగూడ గ్రామానికి చెందిన కొంతమంది లబ్ధిదారులకు ట్రై సైకిళ్లను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు హనుమ గల్ల చంద్రయ్య, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, యూత్ అధ్యక్షుడు శ్రీను, మాజీ సర్పంచులు మోతిలాల్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుత్తి పాండు, యాదయ్య, నారాయణరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్ నాయకులు నిమ్మగూడెం సుధీర్ గౌడ్, దిద్దెల అశోక్ కుమార్, సలీం ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దు కృష్ణ యాదవ్, శివ, శ్రీశైలం, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్, దీప్ లాల్ చవాన్, అర్కల భూపాల్ రెడ్డి, కామేష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## యువతకే అధిక ప్రాధాన్యత కేటీఆర్ రానున్న రోజుల్లో రవీందర్‌కు మంచి అవకాశం



శేరిలింగంపల్లి, 13 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచన కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్ రానున్న ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిజమైన గులాబీ కార్యకర్తలకు పార్టీ పదవులు దక్కనున్నట్లుగా వెల్లడించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం నందినగర్‌లోని ఆయన నివాసంలో కలిసి ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు. దాన్ని చూసి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాల్ని జనంలోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని రాజకీయ పరిణామాలపై కేటీఆర్ ఆరా తీశారు. జనంలో ఉండాలని రవీందర్ యాదవ్‌కు ఈ సందర్భంగా సూచించారు. రానున్న రోజుల్లో మంచి అవకాశం దక్కనున్నట్లుగా వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు.

## ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న ఎం.డి.ఆర్

**- నెలకు సరిపడా నిత్యావసరాలు పంపిణీ**



పటాన్ చెరు ఆగస్టు 13(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ప్రాంతంలోని పేదలు, సామాన్యుల ఆకలి కష్టాలు తీర్చాలనే లక్ష్యంతో ప్రతి నెలా వారికి ఎం.డి.ఆర్ ఫౌండేషన్ నిత్యావసర సరుకులు అందిస్తోంది. ఎం.డి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు సోమవారం తమ కార్యాలయంలో నెలకు సరిపడా సరుకులు పంపిణీ చేశారు. కోవిడ్ అనంతరం ఈ కార్యక్రమం ప్రతి నెలా కొనసాగిస్తున్నామని, పేదలకు అండగా నిలుస్తున్నామని ఆయన వివరించారు. ఎం.డి.ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు మాట్లాడుతూ ప్రతినెల మా ఫౌండేషన్ కార్యాలయం వద్దకు పేద, దిగువ మధ్యతరగతి, భర్త లేని వారు, వృద్ధులు మా వద్దకు వచ్చి సాయం కోసం అభ్యర్థిస్తూ ఉంటారు అని అన్నారు. ప్రతినెల సుమారు 30 వేల నుంచి 50 వేల రూపాయల వరకు ఖర్చు చేసి ఆర్థిక భారం తప్పించి, సరుకులు అందిస్తున్న ఎం.డి.ఆర్ఫౌండేషన్ సేవలను ఈ సందర్భంగా లబ్ధిదారులు కొనియాడారు.

## గుర్తుతెలియని ఓ మహిళా మృతదేహం లభ్యం..




జిన్నారం ఆగస్టు 13 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నాడు గుర్తుతెలియని ఓ మహిళా మృతదేహం లభ్యమైనట్లు బొల్లారం పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. మృతురాలి వయస్సు (35) సంవత్సరాల వరకు ఉంటుందని మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నట్లు బొల్లారం ఇన్స్పెక్టర్ గంగాధర్ తెలిపారు. ఎవరైనా తమ వారు కనపడకుండా పోయినట్లయితే 8712656729 నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## అక్రమాలకు పాల్పడిన డీలర్ పై చర్యలు ఉండవా

మాడ్గుల ఆగస్టు 13 (నిజం చెపుతాం): మండలంలోని ఓ గ్రామ రేషన్ దుకాణం డీలర్ అక్రమాలకు పాల్పడ్డట్టు పలు ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు చర్య తీసుకోకపోవడం అధికారులపై అనుమానాలకు తావిస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ రేషన్ డీలర్ ఈ నెల 5న గ్రామంలోని రేషన్ దుకాణం తెరవకుండ హైదరాబాదులోని బయోమెట్రిక్ యంత్రంలో వినియోగదారుల వేలు ముద్రలు సేకరించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నిజం పత్రికలో వార్త ప్రచురించడం మండల ప్రజలందరికీ తెలిసిన విషయమే. పౌర సరఫరాల శాఖలోని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఈనెల 7న గ్రామంలో రేషన్ డీలర్ పై విచారణ నిర్వహించి ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.కానీ విచారణ నిర్వహించి వారం రోజులు గడిచినప్పటికీ డీలర్ పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో పత్రిక ముఖంగా ఉన్నతాధికారులు వెల్లడించకపోవడంతో మండల ప్రజలు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి డీలర్ పై తీసుకున్న నిర్ణయాలు వెల్లడించాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా సలీం ఖాన్ నియామకం



మహేశ్వరం, ఆగస్టు 13 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా సలీం ఖాన్ ను నియమిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్ తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమితులైన సలీం ఖాన్ కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆమె నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీని అభివృద్ధి పరిచే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఎల్లప్పుడు పదవులు రావడం ఖాయమని ఆమె తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టపరిచాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు సలీంఖాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమింపబడినందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమగల్ల చంద్రయ్య, కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, దుద్దు కృష్ణ యాదవ్, దేవ్లా నాయక్, జోరల రమేష్, నవీన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్..**



మాడ్గుల ఆగస్టు 13 (నిజం చెపుతాం): తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండి షకిల్ బ్రెయిన్ సర్జరీతో హైదరాబాదులోని ఓవైసీ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ఓవైసీ వైద్యశాలలో షకీల్ ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించవలసిందిగా సంబంధిత డాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.అఖిల్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఫలహారం బండి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, 13 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బోనాల పండుగను పురస్కరించుకుని అందులో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లో గల బాపూనగర్ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం నుండి హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలు, యువకుల నృత్యాలతో ఉత్సాహంగా ఊరేగింపు సాగింది. ఈ కార్యక్రమంలో చందానగర్ సీఐ పాల వెల్లి, ఎస్ ఐ రఘు, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, మహేష్ చారీ, రాజు, ప్రభాకర్, కృష్ణ, తిరుమల చారీ, బ్రహ్మ చారీ, వెంకటేష్, ప్రవీణ్, దుర్గేష్, సుభాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు స్వాగతం...



గండిపేట్, ఆగస్టు 13 (నిజం చెపుతాం): ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ కు ట్యాంక్ బ్యాండ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాగతం తెలిపారు. బండ్లగూడ జాగీర్ మజీ సర్పంచ్ గంగని హరికృష్ణ, గంగని మహేందర్, దళిత సంక్షేమ సంఘ అధ్యక్షులు కార్యదర్శి యాదయ్య, పెంటయ్య, రాములు, సామెల్, అర్జున్ మొదల్లువారు స్వాగతం పలికారు.

## హర్ ఘర్ తిరంగా -హర్ ఘర్ తిరంగా నినాదాలతో దద్దరిల్లిన ఉప్పల్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఉప్పల్ లో బిజెవైయం మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రేవల్లి రాజు ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించారు ఉప్పల్ వి టీ కమాన్ నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు బిజెపి నాయకులు, యువకులు వందలాది మంది స్కూల్ విద్యార్థులతో జాతీయ జెండాలను చేతపట్టుకొని భరతమాత కి జై, వందేమాతరం, జై కిసాన్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అందరూ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని, భారత స్వాతంత్ర్య కోసం పోరాటం చేసిన ప్రాణాలు అర్పించిన ఫ్రీడం ఫైటర్స్ ను వారి త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవాలని నేడు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బారత్ ముందుకు వెళ్లుతుందిని అందుకు నిరంతరం శ్రమించే నాయకుడు మన ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండడం మన అదృష్టం అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పరెడ్డి, కార్పొరేటర్లు చేతన హరీష్, బండారు శ్రీవాణి, బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగె కృష్ణ, షామీర్పేట్ ధర్మారెడ్డి,రావుల బాలకృష్ణ గౌడ్, బలవంత చారి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు చల్లా ప్రభాకర్, సందీప్ యాదవ్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, సీనియర్ నాయకులు మార్నేని ఫణిందర్,భరత్ రెడ్డి, తీగ విఠల్, గొరిగె వేంకటేష్, బిక్కుమల్ల సుధాకర్ గుప్తా, సమ్మయ్య,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రామరాజు యాదవ్, నామా శ్రవణ్, ఆకుల రిషికేష్, రావుల అఖిలేష్ గౌడ్, జశ్వంత్ రెడ్డి, గొరిగే శ్రీకాంత్, ఆడెపు రాము, గుండె పునేందర్,తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం-వైయస్సార్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్ )భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర సాలార్ జంగ్ మ్యూజియం (పిస్తా హౌస్) నుంచి చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం రాష్ట్ర ప్రభారి కాసం వెంకటేశ్వర్లు తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి రాష్ట్ర యువ మోర్చా నాయకులతో కలిసి పాల్గొని అనంతరం భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దేశ భక్తిని పెంపొందించుకుని జాతీయతావాదులుగా మారాలని, దేశ ద్రోహులను తరిమికోట్టడానికి ఏకం కావాలని సూచించారు.వంద లాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్ష లాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా ఈ రోజు దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్‌ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసేవారని, అస్తమించ ని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావవే కారణమైందని అన్నారు.అంతటి మహోన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై,కార్యాలయాలపై, వాహనాలపై ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొంగళ్ల బాలేష్, మేడ్చల్ యువ మోర్చా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ యువమోర్చా అధ్యక్షులు విక్రాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, పోచారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండె నరేష్,పోచారం మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరారెడ్డి, నాయకులు రావుల శ్రీకాంత్, యువమోర్చా నాయకులు అశోక్ గౌడ్, పవన్,వంశీ తదితరులు పాల్గొన్నారు

## వర్షానికి జలమయమైన కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ వర్షానికి పూర్తిగా జలమయమైంది, స్కూల్ కి విద్యార్థులు రావడానికి పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉండడం చేత పిల్లల పేరెంట్స్ కూడా విషయంపై ప్రిన్సిపల్ సంప్రదించగా మేము కంప్లైంట్ ఇచ్చాం, కానీ ఎవరు పట్టించుకోవడం లేదు అన్నట్టుగానే మాట్లాడుతున్నారు కానీ , ఇట్టి విషయంపై శ్రద్ధ తీసుకొని పిల్లల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ధ్యాస మాత్రం లేదు, ఇట్టి విషయంపై పేరెంట్స్ స్కూల్ యాజమాన్యాన్ని సంప్రదించగా నిర్రక్షపు ధోరణితో మాట్లాడడం, పిల్లల బాగోగులను ఆలోచించకుండా ఆ రోడ్లను బాగు చేద్దాం అనే ధ్యాస లేకపోవడం గమనహరం, స్కూల్ మేనేజ్మెంట్ నిర్లక్ష్యం సమాధానాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు స్కూల్కు పంపాలనే విషయంపై ఆలోచిస్తున్నారన్నట్టుగా తెలిసింది

## మొక్కలు నాటే పర్యావరణాన్ని కాపాడుకోవాలి:డిజిపి జితేందర్



సంగారెడ్డి ఆగష్టు 13 (నిజం చెపుతాం) సంగారెడ్డి అడవుల సంరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిజిపి జితేందర్ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో డిజిపి జితేందర్ మంగళవారం పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. సంగారెడ్డికి మొదటిసారిగా వచ్చిన డీజీపీకి పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు కార్యక్రమంలో మల్టీజోన్ ఐజి సత్యనారాయణ, ఎస్పీ రూపేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిజిపి జితేందర్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఇంటిలో పొలాల గట్లపై మొక్కలు నాటాలని, కార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌ల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. గ్రీనరీలో సంగారెడ్డి జిల్లాను మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతిఒక్కరూ హరిత హారంలో భాగస్వాములై మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వ లక్షానికి మించి మొక్కలు నాటి అందరిని ఆశ్చర్యపరిచేలా మొక్కలను పెంచాలన్నారు. మొక్కల పెంపకమే కాదు వాటిని నీరు పోసి సంరక్షించాలని కోరారు. మొక్కలు పెంచడంతో వర్షాలు, పరిశుభ్రత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణం అందించినవాళ్లమవుతామన్నారు. మానవ జాతికి మొక్కలే ఆధారమన్నారు.ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.

## దివ్యాంగురాలికి వసుధ పౌండేషన్ చేయూత



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని సుభాష్ నగర్ కాలనీకు చెందిన ఓ దివ్యాంగురాలికి వసుధ పౌండేషన్ మంగళవారం ఆర్థిక సాయంను అందచేసి చేయూతనందించింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆ కాలనీకు చెందిన బానోత్ సుభద్రకు భర్త మరణించగా ఉన్న ఒక్క కుమార్తె దివ్యాంగురాలు, సుభద్రకు గుండెజబ్బుతో పాటు వెన్నుపూసకు దెబ్బ తినటంతో ఇంటిగడవని స్థితిలో ఉంది. అదేవిధంగా దివ్యాంగురాలైన కుమార్తెకు సైతం ఆరోగ్యం బాగోలేదు. ఇటీవల భద్రాచలంకు చెందిన చేతనా మీ సేవా నిర్వహకులు రంజిత్‌నాయక్ ఇటీవల నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందచేశారు.వసుధ పౌండేషన్‌డివిజన్ భాద్యులు వేఘ్నేశ్న శ్రీనివాస రాజుకు ఆ కుటుంబం పరిస్థితిని వివరించారు. ఆయన పౌండేషన్ ఛైర్మన్ మంథెన వెంకటరామరాజు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఛైర్మన్ సంస్థ తరుపున ఆర్థిక సాయం విడుదల చేశారు. మంగళవారం రూ.10వేలను దివ్యాంగురాలికి అందచేయగా వారు పౌండేషన్ ఛైర్మన్. మంథెన వెంకటరామరాజు, బాధ్యులు వేఘ్నేశ్న శ్రీనివాస రాజు సమాచారం అందచేసిన చేతన మీ సేవ నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు పివి సత్యనారాయణ, క్లాసిక్ షరిప్, రంజిత్ నాయక్, బీఆర్ఎస్ నాయకురాలు సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా కాకా రమేష్ పోటీ




దమ్మపేట ఆగష్టు 13(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా కాకా రమేష్ పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆగష్టు 14 నుండి జరుగుచున్న తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా పోటీ చేయుచున్నానని,నా సీరియల్ నెంబర్ ఒకటి కావునా 18-35 సంవత్సరముల లోపు వయసు కలిగిన దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మేధావులు, ఉద్యోగులు,యువతీ,యువకులు అందరు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.ఓటింగ్ ప్రక్రియ ఈనెల ఆగష్టు 14 నుండి సెప్టెంబర్ 14 వరకు ఆన్లైన్ లో నిర్వహించటం జరుగుతుందని కావున మండల ఓటరు మహాశయులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ సహకరించి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మీ అమూల్యమైన ఓటును అభ్యర్థిస్తున్న దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష అభ్యర్థి కాక రమేష్ కోరారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మెరుపు సమ్మె

**- కార్మికుల సమ్మెకు నాయకత్వం వహించిన సిఐటియు.**

**- కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు సమ్మె విరమించేది లేదు.ఏజే రమేష్.**

**- కార్మికులకు మద్దతుగా నిలిచిన సిపిఐ ఎం నాయకత్వం.**



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శానిటేషన్, పేషెంట్ కేర్ ,సెక్యూరిటీ, ఇతర భాగాల్లో పని చేస్తున్న సుమారు 100 మంది కార్మికులు గత నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని మంగళవారం మెరుపు సమ్మెకు పిలుపునిచ్చి విధులను బహిష్కరించి ఏరియా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద బైఠాయించినారు. సమ్మె ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిఐటి యు,జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్ సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ .భద్రాచలం ఏరియా హాస్పిటల్ చాలా ప్రాముఖ్యత కలిగినదని చుట్టుపక్కల నాలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు వందలాదిగా పేషెంట్లు వస్తుంటారని అటువంటి వారికి సేవలు చేస్తున్నటువంటి శానిటేషన్ సిబ్బంది మరియు పేషెంట్ కేర్ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్ మరియు వివిధ భాగాల్లో పని చేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే మరియు ఆసుపత్రి సూపర్డెంట్ దృష్టికి ఆఖరికి కమీషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లి వినతి పత్రాలు ఇచ్చి మా వేతనాలను ఇవ్వాలని చెప్పి కోరగా వెంటనే మేము ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చినటువంటి అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని మమ్మల్ని పట్టించుకోకపోవడం లేదని అన్నారు. కార్మికుల వేతనాల సమస్య పరిష్కారం కానీ ఫలితంగా కడుపు మంటతో ఆకలి మంటతో మెరుపు సమ్మెకు కార్మికులు దిగినారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు మాటలకే పరిమితం కాకుండా చేతలలో ఆచరించి చూపించాలని వెంటనే కార్మికులకు రావలసిన నాలుగు నెలల వేతనాలు వారి వ్యక్తిగత ఎకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన ప్రజాప్రతినిధులైన స్థానిక ఎమ్మెల్యేలుగా పనిచేసిన కుంజా బుజ్జి సున్నం రాజయ్య ఎంపీగా పనిచేసిన డాక్టర్ మి డియం బాబురావు లు ఎన్నో పోరాటాలు చేసి 30 పడకలుగా ఉన్న ఆసుపత్రిని 200 పడగలకి పెంచడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే అనేక కోట్ల రూపాయలు ఎక్విప్మెంట్ కూడా సమకూర్చినారని కానీ అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శనివున్నట్టు అన్ని సౌకర్యాలు ఉన్న దానికి తగిన సిబ్బంది డాక్టర్లు, నర్సులు లేరని ఆరోపించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాలుగు రాష్ట్రాలకు సరిహద్దున ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ,ఒరిస్సా, ఛత్తీస్గఢ్, తెలంగాణ, లాంటి మారుమూల ఆదివాసి ప్రాంతాల నుంచి అనేకమంది పేద గిరిజనులు గిరిజనేతలు నిత్యం వందలాదిమంది ఈ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించు కుంటున్నారని నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇదే కార్మికుల దీక్షా శిబిరాలకు వచ్చి మేము అధికారంలోకి వస్తే మీ వేతనాలు కనీస వేతనం 26,000 చేస్తామని మీ పెండింగ్ వేతనాలన్నీ విడుదల చేస్తామని చెప్పి హామీ ఇచ్చి ఈ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉన్న సందర్భంగా ఉన్నదని అన్నారు. నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు లేకపోతే ఏ విధంగా వారు బతకాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు గాని ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చెయ్యాలని అదేవిధంగా సరిపోను డాక్టర్లను సమకూర్చి ఇతర అన్ని రకాల సిబ్బందిని కూడా సమకూర్చాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల మెరుపు సమ్మెకు సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మద్దతు తెలపగా ఆ పార్టీ నాయకత్వం కార్మికులకు అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు బి శరత్ బాబు ,వై వి రామారావు ,పి సంతోష్, నాగరాజు, జి లక్ష్మణ్, అప్పారి రాము ,హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, వరలక్ష్మి, రమణమ్మ, నరసింహారావు ,రమేష్, నాగరాజు, నిర్మల, భాస్కర్, గీత, నరేందర్,మెహబూబ్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొన్నారు.

## శ్రీదేవి సినీ అవార్డును ఆలేటి రమేశ్ కి అందజేసిన ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రతియేటా సినీనటి శ్రీదేవి జయంతి సందర్భంగా ఇచ్చే అవార్డు కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పీఏ ఆలేటి రమేశ్ కి హిమాయత్ నగర్ లో జరిగిన సభలో ప్రదానం చేశారు. ఈ సందర్భగా తనకు అవార్డ్ రావడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## గుట్టపు మచ్చేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ఆగస్టు 13 నిజం చెపుతాం మనూరు మండలంలోని ఎన్ జి హూక్రాన గ్రామానికి చెందిన తమ్మలి శ్రీనివాస్ సుజాత నిరుపేద దంపతులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన గుట్టపు మచ్చేందర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, అనుముల తుకారాం, అభి పవర్, సంతోష్ నాయక్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ గోపాల్, రాజు, అజిత్, అస్లాం, వీరేశం, సంగప్ప, వెంకటేష్, శ్రీకాంత్, పర్లాత్, తదితరులు పాల్గొన్నారు

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం



చేవెళ్ల, ఆగస్టు 12 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహించి విద్యార్థులతో పాటు గ్రామస్తుల ఆదరాభిమానాలను చూరగొని బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు శివశంకర్ చారి, శశికళ, సరితలకు విద్యార్థులు, గ్రామ పెద్దలు మంగళవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా బదిలీలో భాగంగా నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు సంగీత, ఉపాధ్యాయులు బాలాజీ, కిరణ్, ఆంజనేయులు, సుమజలను సైతం సత్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ.. మా గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించిన టీచర్ల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు అనేది సర్వసాధారణమని, వారు ఎక్కడ పని చేసిన వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని, పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో, తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని,పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల ప్రగతికి విశేష కృషి చేసిన వారి సేవలు మరువరానివని అన్నారు. తమ విద్యాబోధన ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించారని, తమ విద్యాబోధన ద్వారా మరింత మంది విద్యార్థులకు సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పాఠశాల చైర్మన్ తెలుగు అంజయ్య, దాతలు ఘనపురం శేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సిములు, దొడ్డి మల్లేష్, వై మల్లేష్ మహిపాల్, ఏఏపీసీ చైర్మన్ దివ్య, పాఠశాల పూర్వ విద్యార్థులు అనిల్, రజినీకాంత్, ప్రదీప్, మహేందర్, శివ, ప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరురైతుల ఇబ్బందులు పట్టించుకోని దమ్మపేట విద్యుత్ అధికారి

**-సంబంధిత పై అధికారులకు ఫిర్యాదుకు సిద్ధంగా ఉన్న చిరు రైతులు**



దమ్మపేట ఆగష్టు 13(నిజం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో లైన్ మాన్ గా విధులు నిర్వస్తున్న రామ్ కుమార్ అనే ఉద్యోగి దమ్మపేట లో రైతులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకుగురిచేస్తున్నారు. దమ్మపేట లోని పెద్దరైతులకు ఒకలాగా, చిన్నరైతులను ఒకలాగా చూస్తూ ఇస్తానుసారంగా వ్యవహారిస్తున్నారు.రైతుల పొలాల్లో ట్రాన్స్ ఫారాలకు మారమ్మతులు చేసే విషయంలో చిన్నరైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పక్కన వున్న సిబ్బంది మాటలు విని వాళ్ళు చిన్నరైతులా లేక పెద్దరైతులా అని ఆరా తీసుకొని రైతులతో మాట్లాడే సమయంలో మాకు కుదిరినప్పుడు వచ్చి చూస్తాను,లేకపోతే నాకు ఇప్పుడు కాళీ లేదు అని దురుసుగా సమాధానం చెప్తూ ఇస్తానుసారంగా వ్యవహారిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పద్దతి మార్చుకోకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్తున్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన పోరిక బలరాం నాయక్



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బలరాం నాయక్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డా భూక్య మురళినాయక్.ఆధ్వర్యంలో మంగళవారం కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీకార్యక్రమానికిముఖ్యఅతిథిగామహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొని లబ్ధిదారులను చెక్కులను అందజేశారు.మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన 103 మంది లబ్ధిదారులకు కోటి మూడు లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య ఆయుర్వేద శిబిరం విజయవంతం



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి క్యాంప్ ఇంచార్జి గుమ్మడి అరుణ ఆధ్వర్యంలో స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిఅరుణ మాట్లాడుతూ ఆయుర్వేద మందులు వాడటం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండదని, దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదిక మందులు మంచిగా పని చేస్తాయని అన్నారు. ఈ వైద్య శిబిరన్ని 150 మందివృద్ధులువినియోగించుకున్నారు.ఈ వైద్య శిబిరంలో కీళ్ల నొప్పులు, అజీర్ణం, రక్తపోటు, మధుమేహం, చర్మ వ్యాధులకు పరీక్ష చేసి ఉచితంగా మందులు సరఫరా చేశారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మహేష్ గౌడ్, ఫార్మసిస్ట్ జి వీరయ్య, బి విజయ్ కుమార్ ఎం ఎన్ ఓ, ఆశ్రమ నిర్వాహకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్




భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం లోని ఆదర్శ నగర్ కాలనీలోని ఇంటిలో మరియు జగదీశ్ కాలనీలో మరియొక ఇంటిలో తాళం పగలగొట్టి దొంగతనమునకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులులో మొదటి వ్యక్తి మాలోత్ విక్రమ్, తండ్రి :శంకర్ రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన వ్యక్తి మరియొక వ్యక్తి వేములవాడ జీవన్ ప్రకాష్, తండ్రి :ప్రసాద్ రావు సుందరయ్య నగర్ కాలనీ, భద్రాచలం నకు చెందిన ఇద్దరు కలిసి తాళం వేసివున్న ఇళ్లను ఎంచుకొని రాత్రి సమయం దొంగతనం చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులు తో జల్సాలు చేస్తున్న వారిని ఈ రోజున పట్టుకొని వారి దగ్గర నుండి సుమారుగా ఎనిమిది తులాలు బంగారం, ఇరవై తులాల వెండి మరియు ఒక సెల్ ఫోన్ ను వారి వద్ద నుండి స్వాదినాపరుచుకోవటం అయినది దీనిలో మొదటి వ్యక్తి అయినా మాలోత్ విక్రమ్ పైన గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటుగా మహబూబాబాద్ జిల్లా లోను పలు దొంగతన కేసులు నమోదు అయినాయి ఇద్దరు దొంగలును పట్టుకోవడంలో తనతో పాటుగా సహాయపడిన తోటి సిబ్బంది ని భద్రాచలం.హెచ్ ఓ సంజీవ రావు అభినందించి ఆ ఇద్దరు ముద్దాయిలును అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపనైనది.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ**



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మండలంలో జరిగిన సభ్యత్వ నమోదుకార్యక్రమంపురస్కరించుకొని పాఠశాలప్రధానోపాధ్యాయురాలు టి రమ అధ్యక్షతన బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, రాష్ట్రప్రభుత్వం బకాయిపడిన ఐదు వాయిదాల డి ఎ నా ది, ం చ ం కో వా ల ని , ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్తో 1-07- 2023 నుండి తెలంగాణ రెండవ పిఆర్సి అమలు చేయించుకోవాలని, ట్రెజరీ ఆమోదం పొంది అధ్యక్ష శాఖ వద్ద మూలుగుతున్న బిల్లులన్నింటిని క్లియర్ చేయించుకోవాలని, డీఈవో డిప్యూటీఈవో ఎంఈఓ డైట్ బీఈడీ కాలేజీ లెక్చరర్ ప్రమోషన్లు జూనియర్ లెక్చరర్ లో 40% ప్రమోషన్ కోట పునరుద్ధరించాలని పలు సమస్యలపై ఉద్యోగులందరూ కలిసి టీఎస్ యుటిఎఫ్ నాయకత్వంలో ఐక్యంగా పోరాటం చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు ఎం రమేష్ చంద్, ఉపాధ్యక్షులు ఎస్ ఆశాలత, మండల కార్యదర్శి కే పుష్పలత మరియు పాఠశాల ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

# వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి..

**- ఐటీడీఏ పీవో బి రాహుల్**
**- విజయవంతమైన జాబ్ మేళా**



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నిరుద్యోగులైన గిరిజన యువతి,యువకులు పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ప్రస్తుతం అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తనకు తాను జీవిస్తూ తన కుటుంబాన్ని తల్లిదండ్రులను పోషించుకొని ,అర్హత మేరకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చేవరకు జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని, వివిధ కంపెనీల నుండి వచ్చిన ప్రతినిధులు గిరిజన యువతి,యువకులకు అందిస్తున్న సలహాలు,సూచనలు సావధానంగా విన్న అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో మన తల్లిదండ్రులు 10వ తరగతి వరకు చదువుతే నీ జీవితం బాగుపడిపోతుందని సలహా ఇచ్చేవారని, ఆ తర్వాత ఇంటర్మీడియట్ లో ఎంపీసీ తీసుకుంటే ఇంజనీరింగ్, బైపీసీ తీసుకుంటే డాక్టరు, అలాగే బీటెక్ డిగ్రీ కోర్సు చేసిన తర్వాత ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అనుకున్న ఉద్యోగం సాధించుకోవచ్చనే ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరికి కలుగుతుందని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరూ మెగా జాబు మేళాలో వివిధ కంపెనీలలో అర్హత మేరకు ప్రైవేటు ఉద్యోగంలో చేరి పనులు చేసుకుంటూ, ప్రతిరోజు రెండు గంటల చొప్పున జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన అంశాలు చదువుకొని, నైపుణ్యాలు పెంచుకొని అనుకున్న ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలని అన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వివిధ కంపెనీలలో అవకాశం కల్పిస్తామని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు పిల్లల యొక్క ఫీడ్బ్యాక్ ను పరిశీలించి మాకు అందిస్తే రాబోయే రోజులలో గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ ఫోర్ సంబంధించిన కోర్సులకునిష్ణాతులైన ఫ్యాకల్టీలను పెట్టి శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ మెగా జాబు మేళాలో పాల్గొన్న గిరిజన యువతి, యువకులు తప్పనిసరిగా నచ్చిన కంపెనీలలో చేరి ఉద్యోగాలు చేసుకోవాలని, మిమ్మల్ని చూసి మీ తోటి వారు ఆదర్శంగా తీసుకునే విధంగా మీలో దాగి ఉన్న నైపుణ్యతను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా చేసుకోవాలని అన్నారు.అనంతరం వివిధ కంపెనీల ప్రతినిధులు గిరిజన యువతి యువకులకు ఇస్తున్న సలహాలు సూచనలను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ మరియు వివిధ కంపెనీల ప్రతినిధులు, గిరిజన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం



బోనకల్, ఆగస్టు 13 నిజం చెపుతా%శీ% బోనకల్ మండల కేంద్రంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది ఈ కార్యక్రమంలో మండలంలోని ఇరిగేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది వారికి రావలసిన యూనిఫాం ఇళ్ల స్థలాలు ఇప్పించడం గురించి తీర్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి రమణారెడ్డి ,,శ్రీనివాస్రావు జాయింట్ సెక్రెటరీ దుప్పటి వెంకటేశ్వర్లు . ఆర్గనైజింగ్ సెక్రటరీ సైదులు పబ్లిసిటీ సెక్రటరీ సురేష్ గౌరవ అధ్యక్షులు ,ఎం వెంకటి మరియు నాగేశ్వరావు పాల్గొనీ ప్రసంగించారు .ఈ కార్యక్రమం అనంతరం మధిర డివిజన్ నుండి ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ ,డి ఈ తమ్మవరపు వెంకటేశ్వర్లు. ఏఈ కూరపాటి రాజేష్, కార్యాలయ సిబ్బంది అహ్మద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి

**- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్**



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ఐటీడీఏ సహకారముతో స్వసక్తితో జీవనాధారంపెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులతో పాటు ఆరోగ్యాన్ని ఇచ్చే తినుబండారాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పిస్తున్న మహిళలకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనం నందు ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమం సందర్భంగా భద్రాద్రి శ్రీరామ జాయింట్ లియా బిలటి యూనిట్ మహిళలు చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన నాప్కెనులు తయారుచేసి మూడు నెలలకు ఒకసారి 50వేల చొప్పున జిసిసికి సరఫరా చేసి ఆర్థికంగా లబ్ధి పొందిజీవనోపాధికల్పించుకుంటున్నారని, ఖాళీ సమయాలలో ప్రతి మనిషికి ఆరోగ్యానికి పనికివచ్చే మిల్లెట్ బిస్కెట్లు కొర్రలతో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగి మరియు జొన్న జావా, ప్రతి సోమవారము ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ముఖ్య సందర్భాలలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రముఖులకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఎటువంటి కల్తీ లేకుండా వారు సొంతంగా తయారు చేసిన ఈ తిను బండారాలు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు, కొర్రలతో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగిజావ ,జొన్న జావా శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఆరోగ్యాన్నిచ్చే తినుబండారాలు ఇంటిల్లిపాది తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ, గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, లలిత,సమ్మక్క మంగ వేణి, నాగ ప్రమీల, చుక్కమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

# బురదలో ప్రయాణం ఎన్నాళ్లు బాటసారుల రైతుల అవస్థలు



పెన్ పహాడ్ ఆగస్టు 13 నిజం చెప్పుతాం: పెన్ పహాడ్ మండలంలో శివారు గ్రామము అయినా లింగాల ఎక్స్ రోడ్డు ధూపాడు లింగాల వివిధ గ్రామాల నుండి పత్తేపురం నుండి నేరేడుచర్లకు నిత్యం బాటసారులు ప్రయాణం చేస్తూ ఉంటారు, నిత్యం ఈ రహదారి నుండి నేరేడుచర్లకు తక్కువ దూరం ఉండడం వలన లింగాల దూపాడు గడ్డిపల్లి ఎర్రకుంట మేడారం బక్కయ్య గూడెం వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు. ముఖ్యంగా నిత్యం రైతులు పొలాల వద్దకు వెళుతూ ఉంటారు చిన్నపాటి వర్షం కురిసిన గుంతలు గుంతలుగా ఏర్పడడం వలన బురద మయంగా మారి రాకపోకులకు ఆటంకం కలుగుతుందని స్థానిక రైతులు బాటసారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు జారి కింద పడుతున్నామని ఈ దారుల్లో నిత్యం నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రోడ్డు దుస్థితిని చూసి వివిధ గ్రామాల ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు ఏ ప్రభుత్వంలోనూ వీరి సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కాగా రోడ్డు వేయాలని రైతులు బాటసారులు ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

# ములకలపల్లి మండలంలో గ్రామ గ్రామాన హెల్త్ క్యాంపులు నిర్వహించి జ్వరపీడితులను రక్షించాలి

**- డెంగ్యూ జ్వరాలు తో ములకలపల్లి ప్రజలు అల్లాడిపోతున్నారు**
**- రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు**



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భగత్ సింగ్ నగర్ డెంగ్యూ జ్వరంతో ఒకరు మృతి తక్షణం భగత్ సింగ్ నగర్ లో మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చెయ్యాలి. మండల వ్యాప్త జ్వరాల సర్వేచెయ్యాలి.బాధితలకు మెరుగైన వైద్యం అందించాలి రక్త పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేసి రోగాన్ని నిర్ధారించాలిరజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు భగత్ సింగ్ నగర్ లో డెంగ్యూ జ్వరం తో ములకలపల్లి మండల సిపిఎం పార్టీ మండల నాయకులు వర్కరుక్మధరావు సతీమణి వర్కా నీలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిరుక్మతరావు మనోధైర్యం కల్పించడం జరిగింది.

# దేశంలో రుణమాఫీచేసింది కాంగ్రెస్ ప్రభుత్వంఒక్కటే...



పెనుబల్లి : ఆగస్టు 13 (నిజం న్యూస్ ) దేశంలో రైతు లకు ఏక కాలం లో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ మాత్రమే అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దాయానంద్ అన్నారు. మంగళవారం మండలం లోని వి,యం,బంజర్- సప్తపది ఫంక్షన్ హాల్ - లో పెనుబల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ఆగస్టు 15న వైరా లో జరగబోయే ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హాజరయ్యే భారీ బహిరంగ సభను జయప్రదం చెయ్యాలి అని అన్నారు.ఆరోజు సభలోసియం శ్రీ రేవంత్ రెడ్డి రుణమాఫీ మూడవ విడత లో భాగంగా 2 లక్షలు రుణమాఫీ విడుదల కార్యక్రమం జిల్లాకు సీతారామ ప్రాజెక్ట్ నీటి విడుదల వంటి అద్భుతమైన రెండు కార్యక్రమాలు మన ఖమ్మం జిల్లా లో ఖమ్మం జిల్లా మంత్రివర్యులు శ్రీ బట్టి మల్లు విక్రమార్క,శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటిస్తారని అన్నారు ఆధ్వర్యంలో ఆగస్టు 15 నాడు జరుగుతున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం నుండి పెనుబల్లి మండలం నుండి రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని భారీ విజయవంతం చెయ్యాలి అన్నారు ఆరు గ్యారంటీలు అమలుజరుపుతున్నామన్నారు. ప్రతిపక్షల తప్పుడు ప్రచాలను తిప్పి కొట్టాలని అన్నారు . ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కల్లూరు ఏ యం సి వైస్ ఛైర్మన్ రాజబోయన కోటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రాకోటేశ్వరావు, ప్రకాష్, మిట్టపల్లి కిరణ్, గోదా చెన్నారావు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు....

# చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

**- చెరుకుపల్లి నాగేశ్వరరావు నేత**



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 13 నిజం చెపుతాం:చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు అటు చట్టసభల్లో.. ఇటు మంత్రి పదవుల్లో ఏమాత్రం ప్రాధాన్యత లేదని, ఐదు నుంచి పది శాతం ఉన్న అగ్రకులాలకు చెందిన వారు 50 శాతం పైబడి పదవులు దక్కించుకుంటున్నారని, రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరగాలని బీసీ సంఘం నాయకులు పెన్ పహాడ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు నేత అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలో 52% జనాభా కలిగి ఉన్న బీసీలు నేటికీ విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. న్యాయ సాధనకు కుల గణన చేపడతామని 2018లో అప్పటి హోంశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పార్లమెంటులో ప్రకటించారని, కానీ నేటికీ అది అమలు కాలేదని అన్నారు. ఇప్పటికైనా బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాలలో కుల గణన చేపట్టాలని అన్నారు. అదేవిధంగా చట్టసభలలో బీసీలకు 55% రిజర్వేషన్లు కల్పించి బీసీల రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రాధాన్యతను కల్పించడంతోపాటు, తెలంగాణ బీసీ కులాలకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన కోరినారు.